RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 21 ఫిబ్రవరి 2026 శనివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:221

## జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలి

### డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు.

**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారంనాడు నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి











ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రిలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమీషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు.అర్హత గల జర్నలిస్టులు http://ipr.telangana.gov.in ని ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే సెల్ నెం.: 9154170881ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాస్, రమణ, మధుసుదన్, జాయింట్ డైరెక్టర్లు వై. వెంకటేశ్వర్లు, హష్మీ, రాజారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ యామిని, తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ పేట నీలగిరి బ్లాక్ లో అగ్ని ప్రమాదం




హైదరాబాద్ నగరంలోని మైత్రివనం సమీపంలోని నీలగిరి బ్లాక్ భవనంలో తీవ్ర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

భవనం నుంచి దట్టమైన పొగలు ఎగసిపడుతుండటంతో అక్కడి ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు. నాలుగవ అంతస్తులో ఉన్న ఒక ఇన్స్టిట్యూట్లో దాదాపు 90 మంది విద్యార్థులు చదువుకుంటున్న సమయంలోనే అగ్ని ప్రమాదం సంభవించింది. పొగ ఒక్కసారిగా ఫ్లోర్ మొత్తం వ్యాపించడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.పై అంతస్తుల్లో చిక్కుకున్న వారిని బాల్కనీల ద్వారా బయటకు తీసేందుకు పోలీసులు, ఫైర్ సిబ్బంది అత్యవసర రక్షణ చర్యలు చేపట్టారు. ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ ఇంజిన్లు మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

అత్యవసర పరిస్థితుల్లో అక్కడే ఉన్న ఆరుగురు యువకులు సాహసోపేతంగా ముందుకు వచ్చి విద్యార్థులందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చి ప్రాణాలను కాపాడారు. వారి ధైర్యసాహసాలను పోలీసులు అభినందించారు.

## భారత్ ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకోవాలి

### ఏఐ స్టార్టప్ విలేజ్ ను ఏర్పాటు చేయడానికి తెలంగాణ సిద్ధంగా ఉంది రేవంత్‌రెడ్డి



కృత్రిమ మేధస్సు యావత్ ప్రపంచాన్ని తీవ్ర ప్రభావం చేస్తున్న నేపథ్యంలో జాతీయ స్థాయిలో జీఎస్టీ కౌన్సిల్, నీతి ఆయోగ్ తరహాలో "ఏఐ కౌన్సిల్"ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి ని కోరారు. అలాగే జాతీయ భద్రత, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ఉండేందుకు చట్టపరమైన రక్షణ చర్యలు రూపొందించే ప్రత్యేక "ఏఐ మంత్రిత్వ శాఖ"ను ఏర్పాటు చేయాలని సూచించారు.

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేశారు. భారత ప్రభుత్వం సహకారంతో దేశానికి ఒక "ఏఐ స్టార్టప్ విలేజ్"ను ఏర్పాటు చేయడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు.

ఏఐలో శరవేగంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి నిరంతరం అభివృద్ధిని పర్యవేక్షించే "జాతీయ ఏఐ వార్‌రూమ్" ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. కేంద్రం అనుమతిస్తే అందుకు హైదరాబాద్ కేంద్రంగా వార్‌రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు.

ఏఐ పురోగతిలో తెలంగాణతో భాగస్వామ్యం కావాలని సదస్సు ద్వారా ప్రపంచ నాయకులు, సాంకేతిక నిపుణులకు ముఖ్యమంత్రిఆహ్వానం పలికారు. సామాజిక న్యాయ సాధనకు, పేదరిక నిర్మూలనకు ఏఐను శక్తివంతమైన సాధనంగా వినియోగించాల్సిన అవసరాన్ని ప్రధానంగా నొక్కిచెప్పారు.

వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో ఏఐకి సంబంధించి ప్రతి ఏటా ఒక్కసారి జరిగే చర్చలు సరిపోవని పేర్కొంటూ, దేశంలోని వివిధ నగరాలలో సంవత్సరానికి రెండుసార్లు ఏఐ సమ్మిట్‌లు నిర్వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

ఉఖజ చిప్ తయారీ, గ్రీన్ ఎనర్జీ, డేటా స్టోరేజీ, కోర్ ల్యాంగ్వేజెస్ ఆధారిత సేవల వరకు ఏఐ చైన్ మొత్తం మీద భారతదేశం నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకు భారత్‌కు స్పష్టమైన రోడ్‌మ్యాప్ అవసరమని పేర్కొన్నారు.

స్టార్టప్‌లకు మద్దతుగా నిలవడానికి, భారత యువత ప్రపంచ స్థాయి యూనికార్న్ సంస్థలుగా ఎదిగేందుకు ఏఐ రంగంలో ఏమాత్రం జాప్యం చేయకుండా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏఐ కారణంగా ఉద్యోగాలు పోకుండా, వారికి మరిన్ని అవకాశాలు సృష్టించేలా సమగ్ర రీ-స్కిల్లింగ్ వ్యూహాలు అమలు చేయాలన్నారు.

గత యంత్రాలు మానవ శారీరక శక్తి ఆధారంగా పనిచేయగా, ఆధునిక ఉఖజ చిప్‌లతో నడిచే ఏఐ వ్యవస్థలు విశ్లేషించడం, నిర్ణయించడం, సృష్టించడం, స్వతహాగా చర్యలు చేపట్టడం వంటి మేధో సామర్థ్యాలను కలిగి ఉండటం ముఖ్యంగా రోబోటిక్స్‌ను ఉదహరిస్తూ ఇదొక కీలక మార్పు అని అన్నారు.

కొన్ని దేశాల్లో ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సేవల రంగంలో దేశం పురోగతి సాధించినప్పటికీ, ప్రపంచ స్థాయి ప్లాట్‌ఫార్మ్‌ల సృష్టికర్తగా నిలబడలేకపోయామన్నారు. ప్లాట్‌ఫార్మ్‌లకు సేవలందించే దేశంగా మాత్రమే నిలిచామని పేర్కొన్నారు. గూగుల్ సెర్చ్, మ్యాప్స్, మెటా సంస్థలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్, వాట్సాప్ వంటి విస్తృతంగా వినియోగించే సేవలు భారతదేశంలో సృష్టించబడలేదని గుర్తుచేశారు.

భారత్ ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకోవాలని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. దృఢమైన విధానాలు, బలమైన సంస్థలు, వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా భారతదేశం కేవలం నామమాత్రపు పాత్రలో కాకుండా కృత్రిమ మేధస్సు రంగంలో ప్రపంచ నాయకుడిగా అవతరించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఉచిత పథకాలు దేశ ఆర్థికాభివృద్ధికి దెబ్బ: సుప్రీంకోర్టు

హైదరాబాద్ దేశంలో పెరుగుతున్న ఉచిత పథకాల సంస్కృతిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశ ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసే విధంగా ఉచితాల పంపిణీ చేయడం సమంజసం కాదని వ్యాఖ్యనించింది.రాష్ట్రాలు ఉచితాలకంటే ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించింది. రాష్ట్రాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అన్నీ ఉచితంగా పంచుకుంటూపోతే అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా మిగలదని పేర్కొంది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచించింది. తమిళనాడు ఎన్నికల వేళ డీఎంకే ఉచిత విద్యుత్ ప్రతిపాదనపై దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.బిఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్:ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్- 2024లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం విచారించింది. తమిళనాడు ప్రభుత్వ తరఫున సీనియర్ అడ్వకేట్ గోపాల్ సుబ్రమణియం వాదనలు వినిపించారు. బిల్లు చెల్లించలేని పేదలకు సహాయం చేయడం అర్థవంతమైన చర్య అని, కానీ, కానీ ఆర్థిక స్థోమత ఉన్నవారికీ, లేనివారికీ తేడా లేకుండా ఉచితాలు ఇవ్వడం సరైందా? అంటూ సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు తమిళనాడు విద్యుత్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉండి కూడా డబ్బు పంపిణీ చేయడంపై సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిధులను సాగునీరు, విద్యుత్ వంటి దీర్ఘకాలిక అభివృద్ధి పనులకు ఎందుకు కేటాయించకూడదని అడిగారు. డైరెక్ట్ క్యాష్ ట్రాన్స్‌ఫర్ నగదు బదిలీ, విధానాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు గౌరవంగా బతకడానికి మీరు ఉపాధి మార్గాలను సృష్టించాలి. ఉదయం లేచినప్పటి నుంచి ఉచిత ఆహారం, గ్యాస్, విద్యుత్ ఇస్తూ నేరుగా ఖాతాల్లోకి నగదు జమ చేస్తుంటే, ప్రజలు ఎందుకు పని చేస్తారు? ప్రతిదీ ఉచితంగా దొరుకుతున్నప్పుడు ప్రజలు ఏం పని చేస్తారు. మనం చేస్తున్నది దేశ నిర్మాణమేనా అని సీజేఐ ప్రశ్నించారు.

## ఖార్గేను కలిసిన ఉపముఖ్యమంత్రి భట్టి



న్యూఢిల్లీ శుక్రవారం నాడు ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.

మార్చి 5వ తేదీన హైదరాబాద్లో జరగనున్న అయన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా కోరారు. వివాహ ఆహ్వాన పత్రికను వారికి అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

# ప్రజాబలం

## 21 ఫిబ్రవరి 2026 శనివారం


## ప్రజలను సోమరులుగా చేస్తున్నారా ?

ఉచితాలపై సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వాలను తలంటిది. సంక్షేమం పేరుతో ఉచిత పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలను సోమరులుగా చేస్తున్నారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రజలు పనిచేయడానికి ఇష్టపడని కల్చర్ పెరిగిపోతుందని, ఇది మంచిది కాదని అభిప్రాయపడింది. ఈ క్రమంలో పంచుకుంటూ పోతే అభివృద్ధికి ఏమీ మిగలదని మండిపడింది. తమిళనాడు ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాలకు ఇది వర్తిస్తుందని వ్యాఖ్యానించింది.రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే 'ఉచితాల'పై సుప్రీంకోర్టు గురువారం ఉదయం తీవ్ర విమర్శలు చేసింది. ఉచిత ఆహారం, విద్యుత్తును అందించడం కొనసాగిస్తే వాస్తవ అభివృద్ధికి ఎలా నిధులు సమకూర్చుకుంటారో చెప్పాలని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. త్వరలోనే ఎన్నికల జరగనున్న తమిళనాడులో ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు డీఎంకే ప్రభుత్వం ఆమోదించింది. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సబ్సిడీల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్రాలు.. అభివృద్ధికి నిధులు కేటాయించకపోడంపై సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది.ముఖ్యంగా ఆర్థిక స్థోమత ఉన్నవారికి విచక్షణారహితంగా ఉచిత పథకాలను అందజేయడం వల్ల పని చేయకుండానే ప్రతిఫలం లభించే సంస్కృతి ఏర్పడిందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఈ పథకాన్ని చివరి నిమిషంలో ఎందుకు ప్రకటించారో వివరించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. భారతదేశ రాజకీయాల్లో ఉచిత పథకాలు ఓ బలమైన ఆయుధంగా మారాయి. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు, అమలు చేసే పథకాలు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం వద్ద తీవ్ర చర్చకు దారితీశాయి. తాజాగా తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకంపై సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అసహనం, దేశ ఆర్థిక భవిష్యత్తుపై ఉన్న ఆందోళనను ప్రతిబింబిస్తోంది.తమిళనాడు ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్తును అందించాలని నిర్ణయించింది. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలిలతో కూడిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, రెవెన్యూ లోటును పట్టించుకోకుండా ఇటువంటి నిర్ణయాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం కాదని, కానీ 'అర్హత' లేని వారికి కూడా ఉచితాలు పంచడం సరికాదని స్పష్టం చేసింది. నిజంగా పేదరికంలో ఉండి, కరెంట్ బిల్లులు కట్టలేని వారికి సహాయం చేయడం సంక్షేమం అవుతుంది. కానీ, సంపన్నులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఖజానాపై అనవసర భారం పడుతుందని కోర్టు అభిప్రాయపడింది."మనం ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నాం?" అన్న ధర్మాసనం ప్రశ్న ఇక్కడ కీలకం. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడి పెట్టాలి. కానీ, బడ్జెట్‌లో మెజారిటీ వాటా ఉచిత పథకాలకే ఖర్చు చేస్తే, కొత్త పరిశ్రమల స్థాపనకు లేదా మౌలిక వసతులకు నిధులు ఎక్కడి నుండి వస్తాయని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికల ముందే ఇటువంటి పథకాలను ఎందుకు ప్రకటిస్తారని కోర్టు ప్రశ్నించడం ద్వారా, రాజకీయ పార్టీలు అధికారం కోసం దేశ ఆర్థిక వ్యవస్థను పణంగా పెడుతున్నాయని పరోక్షంగా హెచ్చరించింది. ఓట్ల వేటలో భాగంగా ఇచ్చే ఈ అశాస్త్రీయ హామీలు చివరకు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. చాలా రాష్ట్రాలు ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్నాయి. సొంత ఆదాయం కంటే ఖర్చు ఎక్కువగా ఉన్నా, రాజకీయ ప్రయోజనాల కోసం ఉచితాల పంపిణీని ఆపడం లేదు. ఇది దీర్ఘకాలంలో దేశ జిడిపి వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారుఉచితంగా వస్తువులను పంపిణీ చేయడం కంటే, ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కొనుగోలు శక్తిని పెంచడంపై దృష్టి సారించాలని కోర్టు సూచించింది. ఈ అంశం కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్త ప్రభావం చూపుతున్నందున, కేంద్ర ప్రభుత్వానికి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత. అయితే, అది బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్వహణతో కూడి ఉండాలి. ఉచిత పథకాలు తక్షణ ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, అవి దేశ నిర్మాణానికి పునాదులు కావు. సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ పార్టీలకు ఒక హెచ్చరిక లాంటివి. ఉచితాల సంస్కృతి నుండి బయటపడి, సుస్థిర అభివృద్ధి వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఈ తీర్పు స్పష్టం చేస్తోందిప్రభుత్వ నిర్ణయంతో విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వ్యాఖ్యానించింది.దేశంలో ఎలాంటి సంస్కృతిని తీసుకొస్తున్నామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. "ఉదయం లేవగానే ఉచిత ఆహారంతో మొదలు పెట్టి. తర్వాత ఫ్రీ సైకిల్, కరెంట్.. ఇప్పుడు మనం నేరుగా ప్రజల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసే దశకు చేరుకుంటున్నాం...ఒక్కసారి ఊహించుకోండి" అని అన్నారు. సంక్షేమ వ్యవస్థలో భాగంగా అల్పదాయ వర్గాల వారికి అందజేయడం సమంజసమే.. కానీ, ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పంపిణీ చేస్తే ఎలా" జస్టిస్ సూర్యకాంత్ అన్నారు."విద్యను పొందలేని పిల్లలకు అందించడం ప్రభుత్వం విధి... కానీ ఇప్పటికీ సంపన్నులు ఉచితాలను ముందుగా వారి జేబుల్లో నింపుకుంటారు.. రాష్ట్రాలు ఈ విధానపరమైన నిర్ణయాలను పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నమైంది" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. అంతేకాదు, కనీసం ఒక్క త్రైమాసిక ఆదాయాన్ని అభివృద్ధికి తప్పనిసరిగా వినియోగించాలని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు."కొన్నిసార్లు నిజంగా ఆందోళన చెందుతాం.. మిగులు రాష్ట్రమైనప్పటికీ... మౌలిక సదుపాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం మీ బాధ్యత కాదా? దీనికి బదులుగా ఎన్నికల సమయంలో మీరు ఉచితాలను పంపిణీ చేస్తూనే ఉంటారు... ప్రభుత్వాల ఇటువంటి విధానాల కారణంగా అభివృద్ధికి ఒక్క పైసా కూడా మిగలదు.. ఇదీ మీది మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల సమస్య" అని తమిళనాడు ప్రభుత్వానికి కోర్టు తెలిపింది.కాగా, ఉచితాలు భవిష్యత్తు తరాలకు భరించలేని ఆర్థిక భారాలను సృష్టిస్తుందనే ఆందోళనల నేపథ్యంలో ఇది పరిశీలించాల్సిన చాలా ముఖ్యమైన అంశమని ఈ జనవరిలో సీజేఐ వ్యాఖ్యానించారు. "ఉచిత వైద్యం, విద్య, ప్రజా సంక్షేమ చర్యలు, అది సరే... కానీ సంక్షేమ పథకాలపై ఖర్చు చేయడం కంటేఅలాంటి వాటిలో పెద్దగా ఖర్చు చేయకపోవడం పరిశీలించాల్సి అంశమే" అని అన్నారు.

# కుటుంబవిలువల ప్రతిబింబం.. లోకేష్ సంప్రదాయం

### కూటమి ప్రజాప్రతినిధులతో కొనసాగుతున్న విందు సమావేశాలు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్










ఆత్మీయ విందు సమావేశాలు కుటుంబ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. రాజమహేంద్రవరం, నర్సాపురం పార్లమెంటు సెగ్మెంట్ల ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులకు ఉండవల్లి నివాసంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ విందు సమావేశం ఏర్పాటు చేశారు. కృష్ణా నది ఒడ్డున గోదావరి జిల్లా అతిథులకు మరిచిపోలేని ఆతిథ్యం ఇచ్చారు. ఈ ఆత్మీయ కలయిక వనభోజనాలను తలపించింది. పెద్దల మాటలు, పిల్లల ఆటలు, మహిళల పలకరింపులతో సందడి వాతావరణం నెలకొంది. టీడీపీ, బీజేపీ, జనసేన ప్రజాప్రతినిధులంతా హాజరై కూటమి అంటే మూడు పార్టీలు కాదు, ఒక్కటే అని చాటిచెప్పారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రత్నం పెన్ ను లోకేష్ కు అందించారు. లోకేష్ దంపతుల చిత్రాన్ని వస్త్రంపై ఎంతో ఓపిగ్గా ఎంబ్రాయిడరీ చేసి కానుకగా ఇచ్చారు మరో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్. విందు అనంతరం మహిళలకు మంగళగిరి పట్టుచీరలు కానుకగా అందజేశారు. ఈ ఆత్మీయ విందుకు రాజమండ్రి పార్లమెంటు నుంచి ఎమ్మెల్యేలు మంత్రి కందుల దుర్గేష్ (నిడదవోలు-జనసేన), ఆదిరెడ్డి శ్రీనివాస్ (రాజమండ్రి సిటీ), గోరంట్ల బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి రూరల్), ముప్పిడి వెంకటేశ్వరరావు (కొవ్వూరు), మద్దిపాటి వెంకటరాజు (గోపాలపురం), నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (అనపర్తి-బీజేపీ), బత్తుల బలరామకృష్ణ (రాజానగరం-జనసేన), సోము వీర్రాజు (ఎమ్మెల్సీ-బీజేపీ), నర్సాపురం పార్లమెంటు నుంచి ఎంపీ కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ (బీజేపీ), ఎమ్మెల్యేలు మంత్రి నిమ్మల రామానాయుడు (పాలకొల్లు), డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు (ఉండి), బొమ్మిడి నాయకర్ (నర్సాపురం-జనసేన), బొలిశెట్టి శ్రీనివాస్ (తాడేపల్లి గూడెం -జనసేన), పితాని సత్యనారాయణ (ఆచంట), పులపర్తి రామాంజనేయులు (భీమవరం -జనసేన), ఆరిమిల్లి రాధాకృష్ణ (తణుకు) కుటుంబసభ్యులతో హాజరయ్యారు.

# క్షణాల్లో హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది

## హైడ్రా కమిషనర్ ఏ వీ రంగనాథ్









-అమీర్‌పేటలోని ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో అగ్ని ప్రమాదం జరిగిన ఘటనా స్థలిని హైడ్రా కమిషనర్ ఏ వీ రంగనాథ్ పరిశీలించారు. మంటలు వ్యాపించడానికి గల కారణాలను ఆరా తీశారు. క్షణాల్లో హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఫైర్, పోలీసు విభాగాలు సమన్వయంతో పని చేసి ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేకుండా కాపాడారన్నారు. వరుసగా జరుగుతున్న ఘటనలు అందరికీ కనువిప్పు కావాలన్నారు. ఫైర్, జీహెచ్ ఎంసీ, విద్యుత్, పోలీసు విభాగాలతో నెల క్రితం హైడ్రా తనిఖీలు చేసి కొన్ని షాపులను సీజ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోడానికి గడువు కావాలంటే నెల రోజులు సమయం ఇచ్చామన్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఫైర్ చట్టాలలో చేర్పులు, మార్పులను చేయాల్సి ఉంది. ఈమేరకు సంబంధిత శాఖలతో కలిసి ప్రభుత్వానికి నివేదిస్తాం. నెల తర్వాత మళ్లీ సంబంధిత శాఖలన్నిటితో కలిసి తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటాం. ఇదే సమయంలో ప్రజలు కూడా ఎవరికి వారు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అప్రమత్తమవ్వాలని హైడ్రా కమిషనర్ కోరారు. ఒక వేళ అగ్ని ప్రమాదం జరిగితే సురక్షితంగా బయట పడేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా జాగ్రత్త పడాలన్నారు.

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా ఏపీ

## టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరు

## ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్ లో భాగస్వామ్యం

## ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సమ్మిట్ లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు భేట

## *సదస్సులో ఏఐ సాంకేతికత ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన సీఎం

ఢిల్లీ, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రియేటర్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికి వివిధ టెక్ కంపెనీల భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో టెక్ నైపుణ్యాలు ఉన్న యువశక్తి అతిపెద్ద వనరు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. యువతను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో నిపుణులుగా తయారు చేసేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటామని వెల్లడించారు. ఢిల్లీలోని ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. భారత్ మండపంలో ఉన్న ఏపీ పెవిలియన్ లో ఆడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్ కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. వీరితో పాటు లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్ , ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, కాలిఫోర్నియాకు చెందిన ఖోస్లా వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ ఖోస్లా సీఎంతో భేటీ అయ్యారు. ఏపీలో సౌర విద్యుత్ సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై సౌదీ ఆరామ్ కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించాలని సౌదీ ఆరామ్ కోను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు ఏపీ అత్యంత అనువైన ప్రాంతమని ముఖ్యమంత్రి వివరించారు. డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలతో సహా సమగ్రమైన ఎకో సిస్టమ్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని వెల్లడించారు. ప్రముఖ టెక్ కంపెనీ ఆడోబ్ సిస్టమ్స్ సీఈఓ శాంతను నారాయణ్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఏపీని నాలెడ్జి హబ్ గా మార్చడమే తన లక్ష్యమని ఏపీలో క్వాంటం కంప్యూటింగ్, డేటా సెంటర్లు, డ్రోన్, స్పేస్ సిటీల ఏర్పాటుపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణను సీఎం ప్రస్తావించారు. వచ్చే 25 ఏళ్లపాటు దేశానికి, రాష్ట్రానికి అతిపెద్ద వనరుగా యువశక్తి మారనుందని సీఎం వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని అన్నారు. విద్యార్థులు, నిపుణులకు మరింత నైపుణ్యాలను అందించేలా ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్ వేర్ ను అందించనున్నట్టు శాంతను నారాయణ్ తెలిపారు. ఏఐ లివింగ్ ల్యాబ్స్ తో పాటు పౌరసేవల డిజిటలైజేషన్ అంశంపై కూడా ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఏఐ లివింగ్ ల్యాబ్స్ తో నైపుణ్యం పెంపుఆంధ్రప్రదేశ్ లో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం ఎన్విడియా సంస్థ సహకారం అందించాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టారెడ్మెండ్ కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతను ప్రోత్సహించేందుకు భాగస్వామ్యం వహించాలని కోరారు. అలాగే ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతితో కలిసి ఏపీ ఫస్ట్ అనే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని... ఈ ప్రాజెక్టులో భాగస్వామి కావాలన్నారు. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఏపీలో జీసీసీ అభివృద్ధి చేయాలని ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీని ముఖ్యమంత్రి కోరారు. క్వాంటం టెక్నాలజికి అనుగుణంగా అమరావతిలో ఇన్నోవేషన్ అకాడెమీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సహకారం అందించాలని లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్ ను ముఖ్యమంత్రి కోరారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో కలిసి నూతన ఆవిష్కరణలను తీసుకురావటంతో పాటు విశాఖలో లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఏపీలో పౌరసేవలతో పాటు స్మార్ట్ గవర్నెన్సు అంశాల్లో ఏఐ సొల్యూషన్స్ అందించే అంశంపై క్వాంటెలా ఇంక్ చైర్మన్ శ్రీధర్



గధితో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ డిజిటల్ ఏఐ రీజినల్ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్ చందాని కూడా ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. సమ్మిట్ లో ఏఐ సాంకేతికతను పరిశీలించిన సీఎంపారిశ్రామిక వేత్తలతో భేటీ అనంతరం భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్లోని వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. ఎన్విడియా, నేయసా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ సహా వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను సీఎం ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యారోగ్యం, పరిశ్రమలు తదితర రంగాల్లో ఏఐ వినియోగం, వస్తున్న ఫలితాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ సమ్మిట్లో టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమం సంజీవని, డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రదర్శించింది. రోబోటిక్స్ , ఏఐ డ్రివెన్ సేవలకు సంబంధించిన యూజ్ కేసెస్ ను సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు.

## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి కవిత

ఖైరతాబాద్ ట్యాంక్ బండ్ పై ఐమాక్స్ ఎదురుగా ఉన్న లేక్ వ్యూ పార్క్ లో మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహ ఏర్పాటు పనులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీంచారు.

కవిత మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి. బీసీ బిల్లుల ఆమోదం కోసం ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి పెంచాలి.

విద్యార్థుల పరీక్షలను కూడా పట్టించుకోకుండా వరుస ఎన్నికలు పెడుతున్నరు. బడ్జెట్ లో బీసీలకు రూ.20 వేల కోట్లు పెట్టి ఖర్చు చేయాలని అన్నారు.

ప్రతిపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ విఫలం.. అందుకే ప్రజలకు ఇష్టం లేకున్నా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేశారు. పూలే విగ్రహం ట్యాంక్ బండ్ పై మాత్రమే కాదు.. అసెంబ్లీలోనూ పెట్టాలి. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలి.. ఖర్చు జాగృతి నుంచి భరిస్తామని అన్నారు.

ట్యాంక్ బండ్ మీద విగ్రహం ఏర్పాటు చేయటం పాక్షిక విజయమే. పూలే విగ్రహం అసెంబ్లీలో కూడా ఉండాలన్నది మా డిమాండ్. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనిచేయకపోతే జాగృతి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తప్పకుండా పూలే గారి విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేస్తాం. ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటు కోసం పనులు చేస్తున్నా ఒక్క పూలే గారి విగ్రహం మాత్రమే పెడుతారా.. సాయిత్రి భాయి తో కలిపి విగ్రహం ఏర్పాటు చేస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదని అన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి కొత్త జీవితం అందించిన మెడికవర్ వైద్యులు

సికింద్రాబాద్, 20 ఫిబ్రవరి, 2026 : తీవ్రమైన రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన 41 ఏళ్ల రవి గోయెంకా, మెడికవర్ హాస్పిటల్స్ వైద్యుల అత్యవసర చర్యలతో కొత్త జీవితం పొందారు. కోమా స్థితిలో ఐసీయూలో చేర్చబడిన ఆయన, ప్రస్తుతం స్వయంగా నడుచుకుంటూ డిశ్చార్జ్ కావడం వైద్య బృందానికి ఆనందాన్ని కలిగించింది.ప్రమాదంలో వాహనం కిందపడటంతో కుడి తుంటి ఎముక తీవ్రంగా విరగడంతో పాటు వెన్నెముక, పక్కటెముకలు, ఊపిరితిత్తులకు గాయాలయ్యాయి. అధిక రక్తస్రావం కారణంగా పరిస్థితి అత్యంత విషమంగా మారింది.ట్రామా ఽ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ విభాగాధిపతి డా. ఉదయ్ కృష్ణ మైనేని మాట్లాడుతూ, “రోగి ఆసుపత్రికి చేరేసరికి పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది. తుంటి ఎముక పూర్తిగా చీలిపోవడం వల్ల శస్త్రచికిత్స చాలా సవాలుగా మారింది. మా బృందం సుమారు 8 గంటలపాటు శ్రమించి ఎముకను పునర్నిర్మించాం. ప్రాణాలను కాపాడటమే కాకుండా, ఆయన తిరిగి నడవగలిగేలా చేయడమే మా ముఖ్య లక్ష్యం,” అని తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న సమయంలో ఆకస్మికంగా శ్వాసలో ఇబ్బంది తలెత్తింది. వెంటనే కార్డియాలజీ విభాగం జోక్యం చేసుకుంది. ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. ప్రమోద్ కుమార్ కుచులకంటి మాట్లాడుతూ, “పరీక్షల్లో ఊపిరితిత్తుల్లో ప్రమాదకరమైన రక్తపు గడ్డలు (పల్మనరీ ఎంబోలిజం) ఉన్నట్లు గుర్తించాం. ఇది కొన్ని నిమిషాల్లోనే ప్రాణాంతకమయ్యే పరిస్థితి. ఆలస్యం చేయకుండా మెకానికల్ క్లాట్ రిమూవల్ విధానం ద్వారా గడ్డలను తొలగించాం. సమయానికి స్పందించకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారేదీ,” అని వెల్లడించారు.అనస్థీషియా, క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్స్ మరియు కార్డియాలజీ విభాగాల సమన్వయంతో అందించిన చికిత్స ఫలితంగా రవి గోయెంకా ప్రస్తుతం మెట్లు ఎక్కగలుగుతూ సాధారణ జీవితానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా రోగి రవి గోయెంకా మాట్లాడుతూ, “ప్రమాదం తర్వాత నేను తిరిగి నడవగలనని ఎప్పుడూ అనుకోలేదు. మెడికవర్ వైద్యులు సమయానికి స్పందించి ప్రాణాలను కాపాడటమే కాకుండా, సాధారణ జీవితానికి తిరిగి తీసుకువచ్చారు. వైద్య బృందానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు,” అని తెలిపారు.“అత్యవసర సమయంలో సరైన నిర్ణయాలు, సమిష్టి బృందపని, ఆధునిక సాంకేతికత కలిస్తే ఎంత క్లిష్టమైన కేసులనైనా విజయవంతంగా ఎదుర్కోవచ్చు,” అని వైద్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ అనస్థీషియా డా. శ్రీనివాస్, క్రిటికల్ కేర్ డా. ప్రదీప్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డా. రవీష్, సెంటర్ హెడ్ కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వైభవం: కడప జిల్లా లంకమల క్షేత్రంలో రికార్డు స్థాయి ఆదాయం!

బద్వేలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బద్వేల్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లంకమలేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు . విజయమ్మ మార్గదర్శకత్వంలో, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కే. రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారి పట్ల భక్తులు చాటుకున్న అచంచలమైన భక్తి, ఆలయ ఆదాయ వివరాల్లో ప్రతిబింబిస్తోంది.

ఆదాయ వివరాలు:

మొత్తం ఆదాయం:

ఉత్సవాల సందర్భంగా ఆలయానికి మొత్తం రూ. 14,20,000 ఆదాయం చేకూరింది.సదింపుల రికార్డు: జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కేవలం సదింపుల ద్వారానే రూ. 5,06,935 లభించింది.అదనపు వనరులు: దర్శనం టికెట్ల ద్వారా రూ. 1,23,360, హుండీ ద్వారా రూ. 2,37,478, తలనీలాల ద్వారా రూ. 1,40,000, మరియు టెంకాయల వేలం ద్వారా రూ. 38,000 ఆదాయం లభించగా, భక్తులు 29 గ్రాముల బంగారాన్ని స్వామివారికి సమర్పించారు.అధికార యంత్రాంగం – కమిటీ సభ్యుల అద్భుత సహకారం:ఈ ఉత్సవాలు ఇంతటి ఘనవిజయానికి కారకులైన వివిధ శాఖల అధికారులకు రితేష్ రెడ్డి ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా:జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జిల్లా ఎస్పీ నచికేతన్ సెల్కే విశ్వనాథ్ , డి.ఎఫ్.ఓ వినీత్ కుమార్ మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ గారు, బద్వేల్ ఆర్.డి.ఓ చంద్రమోహన్ , రూరల్ సి.ఐ కృష్ణయ్య , అర్బన్ ఎస్.ఐ కొండారెడ్డి , ఎమ్మార్వో ఉదయభాస్కర్ రాజు , ఎఫ్.ఆర్.ఓ నయీమ్ ఆలీ సిద్ధవటం ఎఫ్.ఆర్.ఓ కళావతి , ఎక్సైజ్ డిపార్ట్మెంట్, బద్వేల్ ఎం.పి.డి.ఓ మల్లేశ్వరి సభ్యులు మరియు మెడికల్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ ఉత్సవాల విజయవంతానికి ఎంతగానో సహకరించారు.దేవస్థానం చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి, బద్వేల్ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ అపూర్వ విజయం సాధ్యమైంది. మన బద్వేల్ నియోజకవర్గంలోని ఈ పుణ్యక్షేత్రం ఇంతటి వైభవాన్ని సంతరించుకోవడం గర్వకారణమని, భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ క్షేత్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## సిద్దిపేట యువతకు ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందించే లక్ష్యం హరీష్ అన్న ఉద్యోగ యాప్ ప్రారంభం

సిద్దిపేట మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుక్రవారం హరీష్ అన్న ఉద్యోగ యాప్ ను ప్రారంభించారు.

హరీష్ రావు మాట్లాడుతూ మెడికల్ పారామెడికల్ కాలేజీలు, ఐటీ టవర్తో సిద్దిపేటను అతిపెద్ద ఎడ్యుకేషనల్ హబ్గా మార్చుకున్నాం. వత కేవలం ఉద్యోగాలు చేసేవారిగానే కాకుండా నలుగురికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని అన్నారు.

సెల్ ఫోన్లు, ఇతర వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదివితే జీవితాంతం సుఖపడతారు. పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని..టైలర్, ఆటో డ్రైవర్ల పిల్లలు డాక్టర్లై నిరూపించారు.

హైదరాబాద్ వెళ్లి వేలు ఖర్చుపెట్టే బదులు..ఈ ఉచిత యాప్ను వాడుకుంటే మీ జీవితాలకు ఇదే గేమ్ చేంజర్, ఏ పని చేసినా దాంట్లో మంచి ఫలితాలు వచ్చినప్పుడే సంతృప్తి కలుగుతుంది. ఈ యాప్ ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చరిత్ర ఉంది. ఇక్కడ కేసీఆర్ చదువుకున్నారు. ఒక రాష్ట్రాన్ని సాధించిన నాయకున్ని అందించిన కాలేజ్. ఈ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అందించిన కాలేజ్ ఇది. నాక్ లో సిద్దిపేట డిగ్రీ కాలేజీకి ఏ గ్రేడ్ రావడానికి సిబ్బంది, ప్రిన్సిపల్ చాలా కృషి చేశారు. ఈ కాలేజీ అభివృద్ధికి నందిని సిద్ధారెడ్డి, చుక్కా రామయ్య లాంటి వారు పని చేశారు. సిద్దిపేట డిగ్రీ కాలేజ్ కి తనకున్న అనుబంధాన్ని ఈమధ్య చుక్కారామయ్య కలిసినప్పుడు గుర్తు చేశారు.డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 95% జాబ్ చేస్తామని 5% మాత్రమే వ్యాపారం చేస్తామని చేతులు ఎత్తారు. అదే గుజరాత్ లాంటి రాష్ట్రంలో వ్యాపారం చేయడానికి 95% ముందుంటారు. ఇంటర్న్ షిప్ కి ఆదరణ పెరిగింది. ఉద్యోగం చేస్తాను కాదు ఉద్యోగం ఇస్తాను అనే ఆలోచనతో మీరందరూ ముందుకు వెళ్లాలని అన్నారు.

సిద్దిపేట ఐటి టవర్ లో ఇంకా కొత్త కంపెనీలు కూడా వస్తున్నాయి. ఇక్కడి యువతకు మరిన్ని అవకాశాలు దక్కుతాయి ఎక్కువ మంది యువతులే ఉద్యోగం చేయడం సంతోషం కలిగించిన విషయం. సిద్దిపేట ఒక ఎడ్యుకేషనల్ హబ్. రిజర్వాయర్లకు కూడా సిద్దిపేటనే హబ్. ఆలయాలకు కూడా సిద్దిపేట నిలయం.. పెద్ద పెద్ద నగరాలకు కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు కానీ మన సిద్దిపేటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉంది. సిద్దిపేట అంటే ఒకప్పుడు పందులకు ఫేమస్. సిద్దిపేట అంటే ఒక మోడల్ టౌన్ గా డెవలప్ చేసుకున్నాం. రైతుల కోసం గోదావరి నీళ్లు తెస్తే సిద్దిపేటలో లక్ష ఎకరాల్లో పంట పండుతున్నదని అన్నారు.

## సామాజిక న్యాయాన్ని స్వేచ్ఛ సమానత్వాలను సాధించే వరకు పోరాడుదాం

నరసరావుపేట, :సంపద పంపిణీలో సమానత్వాన్ని సామాజిక న్యాయాన్ని సాధిద్దామని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు నరసరావుపేట లోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సామాజిక న్యాయ సదస్సు లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం నేడు పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ప్రమాదంలో పడ్డాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ పార్లమెంటులో 407 మంది సభ్యుల బలం బిజెపికి ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ గత ఎన్నికలలో బిజెపి పార్టీ ప్రచారానికి ఒడిగట్టిందని అన్నారు. దేశంలో నేటికీ కుల, మత, లింగ వివక్షలతో ప్రజల మధ్య వివక్ష తీసుకువచ్చి మత ప్రాతిపదికన అధికారాన్ని కొనసాగించు కుంటున్నారని మోడీ అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలను సంస్థలను పాలకుల చేతిలోకి తీసుకొని నియంతృత్వ పోకడలతో గుత్తాధిపత్యం చాలా యిస్తున్నారని అన్నారు. దేశంలో ప్రజలందరికీ సామాజిక ఆర్థిక న్యాయం సంపద పంపిణీలో సమానత్వం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేస్తున్నదన్నారు. వివక్షకు గురవుతున్న వారికి సామాజిక న్యాయ ఆర్థిక న్యాయం సాధించడం కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఐ కోరుతుందన్నారు. దేశ సంపదలో 46% కేవలం ఒక శాతం మంది దగ్గర ఉంది. 10 శాతం మంది దగ్గర ఉన్న 75 శాతం దేశ సంపద కుబేరులు దగ్గర దాచుకొని ఉన్నారని, కార్పొరేట్ ప్రభుత్వం కార్పోరేట్ పన్ను 35% నుండి 22 శాతానికి తగ్గించారని సంపద పన్ను, వారసత్వ పన్ను, చట్టాలను ఈ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, నిరుపేదలైన ప్రజలకు మాత్రం ఎలాంటి పథకాలు ఇవ్వకుండా, నిరుద్యోగ యువత యువకులకు ఉపాధి చూపించకుండా రోడ్డున పడేసిన ప్రభుత్వం బిజెపి అని అన్నారు న్నారు. కష్టజీవులకు గ్రామీణ పేదలకు ఎంతో తోడ్పాటు ఇచ్చే మహాత్మా గాంధీ గ్రామీణ హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు యం. సుబ్బారావు లు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు చదువుకోవడానికి నిధులు ఇవ్వకుండా బిజెపి అధికారంలో లేని ప్రాంతాల్లో ఆర్థిక వనరులు సమకూర్చకుండా వివక్ష చూపిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘ్ పరివార్, బిజెపి శక్తుల రాజ్యాంగ విచ్ఛిన్న చర్యలని వ్యతిరేకిస్తూ సంపద పంపిణీతో సామాజిక న్యాయం సాధిద్దాం అని వారు అన్నారు. ఈనాడు దేశవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలు సంపద పంపిణీ సామాజిక సాంఘిక ఆర్థిక రాజకీయాలలో జరుగుతున్న పెను అవకతవకలపై సిపిఐ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దళిత బలహీన వర్గాలను, ప్రజాసంఘాలను సమైక్యపరిచి దేశవ్యాప్తంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుందని వారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహంకాళి సుబ్బారావు, షేక్ సుభాని, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల, నరసరావుపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి షేక్ సైదా, సిపిఐ నాయకులు వందనం, మల్లికార్జున, మరియ బాబు, మస్తాన్, చౌటిపల్లి నాగేశ్వరావు, ఎల్ శ్రీనివాసరావు, అంజిరెడ్డి, సైదారావు, యు.రాజు, సిహెచ్. నాగేశ్వరరావు, కొయ శీను, గిరిజన సమాఖ్య నాయకులు శ్రీను నాయక్, రాంబాబు నాయక్, బాలయ్య, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్.. అడ్డంకులు లేవ్

విజయవాడ ఫిబ్రవరి 20,విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం చేసుకున్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన భూసేకరణ సమస్యలు ఎదురయ్యాయి.. కొందరు రైతులు కోర్టుకు వెళ్లడంతో ఇబ్బందులు వచ్చాయి. అయితే ప్రభుత్వం రైతులకు పరిహారం పెంచడంతో భూసేకరణ వేగవంతం అయ్యింది. తాజాగా మిగిలిన ఒక్క రైతు కూడా భూసేకరణకు అంగీకారపత్రం ఇచ్చారు.విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. భూసేకరణ సమస్యలన్నీ కొలిక్కి వచ్చాయి.. అవాంతరాలన్నీ దాటుకుని శంకుస్థాపనకు సిద్ధమవుతున్నారు. భూసేకరణకు ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల్ని ఒప్పించి పరిహారం కూడా జమ చేశారు. ఈ భూసేకరణ ప్రక్రియలో మిగిలిన ఒక్క రైతు కూడా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో గూగుల్ డేటా సెంటర్‌కు అడ్డంకులు తొలగిపోయాయి.. అన్నీ కుదిరితే వచ్చే నెలలోనే శంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించి భూసేకరణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తర్లువాడ రైతుల పేరుతో భూసేకరణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత ఊహించని విధంగా కొందరు రైతులు తమ సంతకాలను ఫోర్జరీ చేసి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై ఆర్డీవో విచారణ కూడా జరిపారు. కొంతమంది రైతుల్ని ప్రలోభాలకు గురిచేసినట్లు తేలిందని వార్తలొచ్చాయి. తమకు భూములు ఇస్తే లక్షల్లో ఇస్తామని.. ప్లాట్ డెవలప్‌చేసి ఇస్తామని నమ్మించినట్లు గుర్తించారు. భూములు ఇచ్చేందుకు ఓకే చెబితే చాలు.. చెప్పిన దాంట్లో 50శాతం బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తామంటూ ఆఫర్లు ఇచ్చారు.ఆ వెంటనే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. రైతుల సమస్యలు, భూసేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత పరిహారాన్ని పెంచారు.. గతంలో రూ.17 లక్షలుగా ఉన్న పరిహారాన్ని.. రూ.40 లక్షలకు పెంచారు. అంతేకాదు 20 సెంట్ల భూమిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు రికార్డుల్లో లేని శివాయ్ జమేదార్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ రైతులకు పరిహారాన్ని ఎకరాకు రూ.10 లక్షలకు పెంచారు. ఇటు ఇంటికో ఉద్యోగం, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షాపు ఇలా హామీలు ఇచ్చారు. 520 మంది రైతులకు బంజరు భూముల అభివృద్ధి పథకం కింద 3సెంట్ల నివాస స్థలాలు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వం పరిహారం పెంచడంతో పాటుగా మరికొన్ని వరాలు ప్రకటించడంతో రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు.ఈ భూసేకరణ ప్రక్రియలో ఒకే ఒక్క రైతు మిగిలారు. గణేష్ అనే రైతు మొన్నటి వరకు భూమిని ఇచ్చేందుకు నిరాకరించారు. ఆయన కూడా చివరికి భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును రెండు రోజుల క్రితం కలిసి తన అసైన్డ్ భూమి రూ.1.94 ఎకరాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారుల్ని కలిసి భూమిని ఇచ్చేందుకు అంగీకార పత్రాలను సమర్పించారు. దీంతో భూసేకరణకు లైన్ క్లియర్ అయ్యింది. మరోవైపు విశాఖపట్నంలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌కు అదనపు భూముల్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అదనపు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రైడెన్‌కు 480 ఎకరాలు కేటాయించేందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు దానిని 601.40 ఎకరాలకు పెంచారు. రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెయ్యి మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.

# వేకెంట్ ల్యాండ్ పన్ను లో 50 శాతం తగ్గింపు

విజయవాడ ఫిబ్రవరి 20, ఏపీ ప్రభుత్వం ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సహం ఇచ్చేలా వీఎల్‌టీపై ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం తెలిపారు. నిర్మాణలకు సంబంధించి ఖాళీ స్థలాలపై విధించే పన్నులో 50శాతం రాయితీ ఇస్తారు. గతంలో నిర్మాణాలకు సంబంధించి ఖాళీ స్థలాలపై వంద శాతం పన్ను విధించేవారు. ఇకపై అనుమతులు పొందిన నాటి నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకూ 50శాతం పన్ను చెల్లిస్తే చాలు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలు, బిల్డర్లకు తీపికబురు చెప్పింది. భవన నిర్మాణ సమయంలో వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను 50%కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును ఆమోదించారు. ఈ నిర్ణయంతో ప్రజలు, బిల్డర్లకు ఏటా రూ.30 కోట్ల వరకు లబ్ధి చేకూరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలకు భారం కాకూడదని.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నష్టమైనా.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ వీఎల్‌టీని 50శాతానికి తగ్గింపు అనుమతులు తీసుకున్న తేదీ నుంచి వర్తిస్తుంది. వీఎల్‌టీని 50శాతానికి తగ్గించాలని ప్రజలు, బిల్డర్ల నుంచి రిక్వెస్ట్‌లు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీఎల్‌టీని 50శాతం తగ్గించాలని 2014-2019 టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించింది.. 2019 ఫిబ్రవరి 24న 50శాతం పన్నును జీవోను కూడా విడుదల చేసింది. కానీ జీవో అమలుకు ఇబ్బందులు రావడంతో గత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు చట్ట సవరణ చేసింది.. త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు.ఏపీ ప్రభుత్వం వీఎల్‌టీని 50శాతానికి తగ్గించడంతో ప్రజలు, బిల్డర్లకు ప్రతి ఏటా రూ.30కోట్లు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే మున్సిపల్‌శాఖకు ప్రతి ఏటా రూ.60 కోట్లు ఆదాయం వస్తుంది అంటున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్న రోజు నుంచి నిర్మాణం పూర్తి చేసేలోపు వీఎల్‌టీ వసూళ్లు ఇలా ఉన్నాయి. స్థలం విలువపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా కార్పొరేషన్లలో 0.5శాతం, మున్సిపాలిటీల్లో 0.2శాతం చొప్పున వీఎల్‌టీ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని 50శాతానికి తగ్గించారు. అలాగే భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న తర్వాత నిర్ణీత గడువులోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు అంతస్తులైతే మూడేళ్లలో, ఐదు కంటే ఎక్కువ అంతస్తులైతే ఆరేళ్లలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ భవనాలకు మాత్రమే వీఎల్‌టీ తగ్గింపు వర్తిస్తుంది. వీఎల్‌టీ తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యేలు స్వాగతించారు. ప్రజలకు, బిల్డర్లకు ఎంతో లబ్ధి జరుగుతుందంటున్నారు.ప్రస్తుతం వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను) 100శాతం వసూలు చేస్తున్నారు.. ఇకపై 50శాతం మాత్రమే వసూలు చేస్తారు. ఈ నిర్ణయంతో ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మేలు జరుగుతుంది. అయితే నిర్మాణం పేరు చెప్పి కొందరు సుదీర్ఘకాలం రాయితీ పొందాలనుకునే ప్రమాద ఉంటుంది.. అలాంటి వారికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందంటున్నారు. నిర్మాణాలకు కాలపరిమితి ఉండాలంటున్నారు. ఒకవేళ ఎవరైనా నిర్మాణం మధ్యలో నిలిపివేస్తే రాయితీ రికవరీ చేయాల్సిన అవసరం ఉందుంటున్నారు. కొందరు ఎమ్మెల్యేలు అనుమతులు లేని లేఅవుట్లపై చర్యలు చేపట్టాలి అన్నారు.

# ఏపీలో మరో కొత్త రైల్వే స్టేషన్ రెడీ

ఒంగోలు, ఫిబ్రవరి 20, ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ చొరవతో ఊపందుకుంది. అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమైన ఈ స్టేషన్‌కు ట్రయల్ రన్ జరగనుంది. ఈ నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడి, హైదరాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ సమయం తగ్గుతుంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం చొరవతో ఊపందుకున్నాయి. ప్రకాశం జిల్లాలో పనులు చకచకా పూర్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించారు. కొత్తూరు దగ్గర రైల్వే స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయింది. దీంతో కనిగిరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. ఈ రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రైల్వే లైన్ నిర్మాణం చాలా వేగంగా ముందుకు సాగుతోంది. అత్యాధునిక సౌకర్యాలతో కనిగిరి వరకు పనులు దాదాపుగా సిద్ధమయ్యాయి. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇచ్చి పనులు వేగవంతం చేసింది.కనిగిరి రైల్వే స్టేషన్ ఆధునిక సౌకర్యాలతో సిద్ధమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికులు సులభంగా స్టేషన్‌కు చేరుకునేలా ప్రత్యేకంగా సీసీ రోడ్డును నిర్మించారు. స్టేషన్ చుట్టూ విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియాను అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ప్రయాణికులు ఎంతో సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చు. కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తి చేశారు రైల్వే అధికారులు. దీంతో నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో మూడు దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు ఎదురు చూస్తున్న కల త్వరలో నెరవేరనుంది. కనిగిరి మండలంలోని యడవల్లి, పోలవరం, కలగట్ల దగ్గర రైల్వే స్టేషన్లు, సిబ్బంది క్వార్టర్ల పనులు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఐదేళ్ల క్రితమే రైలు కూత వినిపించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదు.. ఇతర సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి.స్టేషన్‌లో హైలెవల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కాప్ సబ్‌టైప్ షెల్టర్లు నిర్మించారు. అవసరమైన చోట్ల నీటి కుళాయిలను కూడా ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సేదతీరేందుకు విశ్రాంతి గది, టికెట్లు బుక్ చేసుకోవడానికి బుకింగ్ కౌంటర్ సిద్ధంగా ఉన్నాయి. స్టేషన్ ముందు భాగంలో పోర్టికో, అందమైన ల్యాండ్‌స్కేపింగ్ కూడా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కనిగిరి రైల్వే స్టేషన్‌కు ట్రయల్ రన్‌గా రైలు రానుందని రైల్వే శాఖ డిప్యూటీ సీఈ తెలిపారు.గత నెలలో కూడా గూడ్సు రైలు కనిగిరి ప్రాంతానికి వచ్చింది. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రిని తీసుకొని వచ్చింది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి బయలుదేరింది. ఇందులో రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఉంది. ఈ సామాగ్రిని కనిగిరి స్టేషన్‌లో దించారు. అక్కడి నుంచి నిర్మాణ స్థలాలకు తరలించారు. ఈ రైలు రాకతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైలును చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంఈ ప్రాంత అభివృద్ధికి కీలక ముందడుగు. ఈ లైన్ పూర్తయితే, ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కనిగిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది.నడికుడి - శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్వే లైన్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇప్పటికే దర్శి, పొదిలి రైల్వే స్టేషన్‌లు సిద్ధం అయ్యాయి.. కనిగిరి రైల్వే స్టేషన్ పనులు కూడా పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధమయ్యారు. నడికుడి నుంచి ప్రకాశం జిల్లా వరకు దాదాపు 80 నుంచి 90శాతం వరకు పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో పనులు చేపట్టనున్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది. అంతేకాదు ప్రయాణ సమయం, దూరం కూడా తగ్గుతుంది అంటున్నారు

## తెలంగాణ జాతిపిత కడియమా?అల్లుడా..బిడ్డనా

హైదరాబాద్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కడియం శ్రీహరి ఎవడ్రా జాతిపిత అంటున్నాడు. మరి ఎవడ్రా జాతిపిత నువ్వా? నీ అల్లుడా? రేవంత్ రెడ్డినా? నీ బిడ్డనా అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మండిపడ్డారు. భారత దేశ ప్రజల కోసం మహాత్మా గాంధీ కొట్లాడితే.. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ కొట్లాడిండు. అందుకే ఆయనకి తెలంగాణ ప్రజలు జాతిపిత అనే పేరు ఇచ్చారని అన్నారు.

# తమ్ముళ్ల ధిక్కార స్వరం

ఏలూరు, ఫిబ్రవరి 20, ఏపీలో టీడీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గాలు చాలానే ఉన్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ గాలిలోనూ గెలిచిన సీట్లు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఉండి కూడా ఒకటి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోకవర్గంలో టీడీపీ వరుస విజయాలు దక్కించుకోవడమే కాదు. 2004లో తప్ప..ఎప్పుడూ అక్కడ పార్టీ ఓడింది లేదు. క్షత్రియులకు బలమైన సెగ్మెంట్‌గా ఉన్న ఈ నియోజకవర్గంలో ఎప్పుడూ సైకిల్‌దే హవా. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పాగా వేసేందుకు వైసీపీ చేయని ప్రయత్నాలు లేవు. గత ఎన్నికల్లో అభ్యర్థిని మార్చి లాస్ట్ మూమెంట్‌లో వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణరాజుకు టీడీపీ సీటు ఇచ్చినా..ప్రజలు సైకిల్ పార్టీకే పట్టం కట్టారు.నియోజకవర్గంలో టీడీపీ నేతల ధిక్కార స్వరం చర్చనీయాంశంగా మారింది. ఏకంగా రఘురామ కృష్ణరాజు తీరుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే కమ్..ఉప సభాపతిగా ఉన్న రఘురామ కృష్ణరాజు వైఖరిని తప్పుబడుతూ..ఒకరిద్దరు టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఆయన ఒంటెత్తు పోకడలకు పోతున్నారని..రఘురామ తీరుతో పార్టీలో ఐక్యత దెబ్బతింటోందని కొందరు లీడర్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారితీశారు. రఘురామ ముందు నుంచి టీడీపీలో పనిచేసిన నేత కాకపోవడంతో ఇక్కడ తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి రాగం ఎత్తుకున్నట్లు చర్చ జరుగుతోంది. వాస్తవానికి గతంలో ఎప్పుడూ టీడీపీలో పని చేయలేదు రఘురామ కృష్ణరాజు. బిజినెస్‌మెన్‌గా వెరీ పాపులర్. ఆ తర్వాత వైసీపీలో, బీజేపీలో తిరిగి వైసీపీలో పనిచేసి 2019లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత కొన్నాళ్లకే వైసీపీ అధిష్టానంతో గిట్టక అసంతృప్తి రాగం వినిపిస్తూ వచ్చారు. జగన్ సర్కార్ హయాంలో ఆయన కేసులు కూడా ఫేస్ చేశారు. ఆ తర్వాత టీడీపీకి దగ్గరవుతూ వచ్చారు. ఫైనల్‌గా 2024కు ముందు రఘురామ కృష్ణరాజు టీడీపీలో చేరారు. నరసాపురం ఎంపీ టిక్కెట్ ఆశించినా కూటమి పొత్తులో అది బీజేపీకి ఇచ్చారు. దీంతో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని..టీడీపీ రఘురామ కృష్ణరాజుకు టికెట్ ఇచ్చింది.అయితే వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణ తన అనుచరులను..గతంలో వైసీపీలో పనిచేసిన నేతలను ప్రోత్సహిస్తూ వారికే పదవులు కట్టబెడుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ నుంచి వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు కట్టబెడుతూ, పార్టీ కమిటీల్లోనూ ఇతర పార్టీల నేతలకు అవకాశాలు ఇస్తున్నారని..సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదని..టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు అలిగేషన్స్ చేస్తున్నారు. రఘురామను వ్యతిరేకిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తన కొడుకు రాజకీయ అరంగేట్రం కోసం రఘురామ కృష్ణరాజు ఇప్పటినుంచే తన వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా చెప్తున్నారు. దీంతో ఉండి టీడీపీలో పరిణామాలపై అధిష్టానం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అయితే ఏ పార్టీలో అయినా ఏ నియోజకవర్గంలో అయినా కొత్త, పాత లొల్లి కామన్. పార్టీ అన్నాక సమస్యలు..పదవుల దగ్గర పేచీ కూడా ఉండనే ఉంటుంది. సీనియర్ లీడర్ల అసంతృప్తి కూడా ఉండనే ఉంటుంది. వాటిన్నింటిని సామరస్యంగా పరిష్కరించుకుంటే నో ప్రాబ్లమ్. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సాల్వ్ చేసుకోవచ్చు. కానీ కొందరు నేతలు..బహిరంగ విమర్శలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇలా తెలుగు తమ్ముళ్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తే ప్రత్యర్థులకు అస్త్రాలు అందించినట్లు అవుతుందని అంటున్నారు. అటు ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామ కృష్ణరాజుకు సొంత నియోజకవర్గంలో లీడర్ల నుంచి అసంతృప్తి సెగ తగలడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీలో ప్రముఖ నేతగా ఉన్న ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగుబావుటా ఎగరవేయడం కలకలం రేపుతోంది. రఘురామ తీరుతో టీడీపీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆగమైపోతున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలగజేసుకోవాలని కోరుతున్నారు స్థానిక నేతలు.అయితే ఉండి నియోజకవర్గంలో ఎప్పుడూ లేనట్లుగా విభేదాలు రచ్చకెక్కడం..తొలిసారి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అసలు ఈ పరిస్థితికి కారణమేంటి? రఘురామ ఒంటెద్దు పోకడలకు పోతున్నారా? లేక ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చిన రఘురామకు టీడీపీ క్యాడర్, లీడర్లతో సరైన సంబంధాలు లేవా? లేక టీడీపీ నేతలకే రఘురామ అంటే గిట్టట్లేదా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఉండి నియోజకవర్గంలో పరిస్థితులపై పార్టీ హైకమాండ్ కూడా ఆరా తీసిందన్న వార్తలు కూడా ఆసక్తికరంగా మారాయి. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో ఎంపీగా ఉంటూ నిత్యం అసమ్మతి రాగం వినిపించిన రఘురామ ఇప్పుడు అదే పరిస్థితిని ఫేస్ చేస్తుండటం ఇంకా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# ఉగాది నాటికి డీఎస్సీ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 20, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే క్షేత్ర స్థాయి నుంచి ఖాళీల వివరాలను సేకరించింది. మొత్తం 3,600 వరకు పోస్టులు ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో ఈ పోస్టులకు మార్చిలో అంటే ఉగాది పండుగ సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని ప్రభుత్వ వర్గాల సమాచారం.ప్రతీయేటా డీఎస్సీ నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీ మేరకు ఈ ఏడాది కూడా డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. గతేడాది ఏప్రిల్ నెలలో మొత్తం 16,347 పోస్టులకు డీఎస్సీ ప్రకటించగా.. వీటిలో 15,941 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. కొన్ని పోస్టులకు రిజర్వేషన్ల అభ్యర్థులు లేకపోవడంతో నిలిచిపోయాయి.అయితే, ఈ ఏడాదికి సంబంధించిన డీఎస్సీని వచ్చే నెలలోనే ఉగాది పండుగ సందర్భంగా ప్రకటించాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంది. ఈ ఏడాది డీఎస్సీకి కూడా గత ఏడాది డీఎస్సీ మాదిరిగానే సిలబస్, మార్గదర్శకాలనే అమలు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే వెబ్‌సైట్‌లో ప్రత్యేక డీఎస్సీ సిలబస్‌ను అధికారులు అందుబాటులో ఉంచారు.ఈ ఏడాది నిర్వహించే డీఎస్సీలో భాగంగా పోస్టుల భర్తీ నిమిత్తం.. రాష్ట్ర సంక్షేమ శాఖలకు సంబంధించిన స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ల నుంచి అధికారులు సమాచారం తీసుకున్నారు. వీటిల్లో 1200 ఖాళీలు ఉంటాయని, వీటితోపాటు మున్సిపల్, పంచాయతీరాజ్, ప్రభుత్వ పాఠశాలల్లో 1,700 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులు 700 వరకు ఉంటాయని చెబుతున్నారు. ఇవన్నీ కలిపి మొత్తం 3,600 వరకు పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న టీచర్లకు డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వీరికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని నిర్ణయించింది.

# మారేది లేదంటున్న కొలికపూడి

విజయవాడ, ఫిబ్రవరి 20, కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరఫున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానేస్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గ దర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంతర్గత సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఔట్‌రైట్‌గా పార్టీ లైన్‌లోకి వస్తారో.? లేక యథావిధిగా తన స్టైల్‌నే ఫాలో అవుతారో వేచి చూడాలి.

# మే నెలల్లో మంటలు

కర్నూలు, ఫిబ్రవరి 20, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత పెరిగింది. అలాగే బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. పగటి వేళ ఉష్ణోగ్రతలు ఇప్పటికే గరిష్టానికి చేరుకున్నాయి. కొంచెం తెల్లవారు జామున మాత్రమే చలి కనిపిస్తుంది. మిగిలిన అన్ని వేళల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. వాతావరణ శాఖ అందించిన నివేదికల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల కొన్నిచోట్ల తేలికపాటి, మరొకొన్ని ప్రాంతాల్లో మోస్తరు వానలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత మాత్రం మరింత ఎండలు తీవ్రమవుతాయని తెలిపింది.ఆంధ్రప్రదేశ్ లో నేడు కూడా పొడి వాతావరణం నెలకొని ఉంటుంది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశముంది. అలాగే పగటి ఉష్ణోగ్రతలు నేడు కూడా 35 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా మార్చి నెల నుంచి ఆంధ్రప్రదేశ్ ఎండలు దంచి కొడతాయని అంటున్నారు. ఈసారి ఏపీలో నలభై ఎనిమిది డిగ్రీలు మార్చి, ఏప్రిల్ నెలలోనే టచ్ అవుతాయని అంటున్నారు. ఇక మే నెలలో ఎండల తీవ్రత ఎంతగా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుంది. వర్షాలు పడిన తర్వాత ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందేనని అంటున్నారు.మరొకవైపు తెలంగాణలోనూ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ వెదర్ మ్యాన్ రిపోర్టు కూడా ఈసారి అధికంగా ఎండల తీవ్రత ఉంటుందని, అయితే ఈ నెలాఖరులో వానలు పడే అవకాశముందని తెలిపారు. నేడు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని చెప్పింది. హైదరాబాద్ నగరంలోనూ పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అయితే 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాత్రి వేళ మాత్రం కనిష్టంగా 25 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కేవలం వర్షమే కాకుండా, కొన్ని జిల్లాల్లో వడగళ్ల తుపాను కూడా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వెదర్ మ్యాన్ అంచనా ప్రకారం వచ్చే వారం వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఫిబ్రవరి 22, 23 మరియు 24 తేదీల్లో తెలంగాణ అంతటా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో 20-40 మి.మీ వరకు మోస్తరు నుండి భారీ వర్షం పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన జిల్లాల్లో వర్షం మరియు వడగళ్ల వాన కురుస్తుందని తెలిపారు.

# అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్

హైదరాబాద్, ఫిబ్రవరికేంద్ర ప్రభుత్వం రూ.18,000 కోట్ల వ్యయంతో దేశంలో తొలి అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్‌ను నిర్మించనుంది. అస్సాం రాష్ట్రంలో గోహ్పూర్ నుంచి నుమాలిగఢ్ వరకు దీన్ని నిర్మిస్తారు. ఈ 4 లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ప్రాజెక్ట్‌కు రూ.18,662 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బ్రహ్మపుత్ర నది కింద రోడ్-రైల్ టన్నెల్ నిర్మిస్తారు.ప్రస్తుతం నుమాలిగఢ్ వద్ద నేషనల్ హైవే-715 నుంచి గోహ్పూర్ వద్ద నేషనల్ హైవే-15 వరకు దూరం 240 కిలోమీటర్లుగా ఉంది. ఈ మార్గం నేషనల్ హైవే-52పై సిల్ఘాట్ సమీపంలోని కాలియాభోంబోరా మీదుగా సాగుతుంది. ప్రయాణానికి 6 గంటలు పడుతుంది. ఈ మార్గం నుమాలిగఢ్, కాజిరంగా నేషనల్ పార్క్, బిస్వనాథ్ పట్టణం మీదుగా వెళ్తుంది.ప్రస్తుతం నుమాలిగఢ్ నుంచి గోహ్పూర్ వరకు దూరం 240 కిలోమీటర్లు. అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్ ప్రాజెక్ట్ పూర్తైతే దూరం 34 కిలోమీటర్లకు తగ్గుతుంది. అంటే మొత్తం తగ్గింపు సుమారు 206 కిలోమీటర్లు ఉంటుంది. ప్రయాణ సమయం కూడా సుమారు 6 గంటల నుంచి 20 నిమిషాలకు తగ్గుతుంది.క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ శనివారం 4 లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని ఇంజినీరింగ్-ప్రొక్యూర్‌మెంట్-కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) మోడల్ ద్వారా అభివృద్ధి చేస్తారు.ఇది భారతదేశంలో తొలి అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్. ప్రపంచంలో రెండోది. ఈ ప్రాజెక్ట్ అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ సహా ఈశాన్య రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనాన్ని అందిస్తుంది. సరుకు రవాణా సామర్థ్యం పెరుగుతుంది. లాజిస్టిక్స్ వ్యయం తగ్గుతుంది. సామాజిక-ఆర్థిక అభివృద్ధి వేగవంతం అవుతుంది.

ఈ ప్రాజెక్ట్ అస్సాం రాష్ట్రంలోని ప్రధాన ఆర్థిక, సామాజిక, రవాణా కేంద్రాలకు నిరంతర అనుసంధానం అందిస్తుంది. అదనంగా మల్టీ-మోడల్ ఇంటిగ్రేషన్ బలపడుతుంది. 11 ఆర్థిక కేంద్రాలు, 3 సామాజిక కేంద్రాలు, 2 పర్యాటక కేంద్రాలు, 8 లాజిస్టిక్ కేంద్రాలతో అనుసంధానం ఏర్పడుతుంది. 4 ప్రధాన రైల్వే స్టేషన్లు, 2 విమానాశ్రయాలు, 2 ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్‌తో కనెక్టివిటీ మెరుగవుతుంది.ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అంటే దేశ అంతర్గత నదులు, జలమార్గాల ద్వారా జరిగే రవాణా వ్యవస్థ. ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఊతమిస్తుంది. ప్రధాన ఆర్థిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుంది. వాణిజ్యం, పరిశ్రమ అభివృద్ధికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయి.

# అయోధ్య... ఆర్థిక అజెండా

లక్నో, ఫిబ్రవరి 20, (న్యూస్ పల్స్) అయోధ్యలో రామమందిర నిర్మాణానికి వ్యతిరేకంగా గతంలో లౌకికవాదులు, మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేసేవి. 'గుడికి డబ్బులు వృథా, బడులు?ఆసుపత్రులు కట్టాలి' అని ప్రచారం చేశాయి. కానీ, మోదీ రామ మందిర సమస్యకు పరిష్కారం చూపడంతోపాటు ఆలయం వృథా అన్న నోళ్లతోనే ఇప్పుడు శెభాష అనిపిస్తున్నారు. 2024 జనవరిలో ఆలయం పునఃప్రారంభించిన తర్వాత అయోధ్య ఆర్థిక పరిస్థితి మొత్తం మారిపోయింది. ఐఐఎం లక్నో 'ఎకనామిక్ రెనాసెన్స్ ఆఫ్ అయోధ్య' కేస్ స్టడీ రామ్ మందిర్ ప్రాంతీయ అభివృద్ధిని స్పష్టంగా ధ్రువీకరించిందిరామ మందిరం నిర్మానానికి ముందు అయోధ్యకు ఏటా 1.7 లక్షల మంది సందర్శకులు వచ్చేవారు. 2024 మొదటి ఆరు నెలల్లోనే 11 కోట్ల మంది అయోధ్యను సందర్శించారు. 2025 కుంభమేళాతో రికార్డు స్థాయిలు. 2025?26కు టూరిజం ఆదాయం రూ.10,000 కోట్లకు చేరనుంది. చుట్టుపక్కల తీర్థక్షేత్రాల సందర్శనలు కూడా పెరిగాయి.చిన్నచిన్న దుకాణాదారులకు ఇదివరకు రోజుకు రూ.500 ఆదాయం రాగా, ఇప్పుడు రూ.2,500 వస్తోంది. ఇక రియల్ ఎస్టేట్ విషయానికి వస్తే.. అమాంతం పెరిగింది. అయోధ్య పట్టణం నుంచి కేంద్రానికి రూ.400 కోట్ల జీఎస్టీ వస్తోంది. టూరిజం పరంగా చూస్తే 2025?26 కు సంబంధించిన అంచనా ప్రకారం.. రూ.10 వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసింది. హోటల్ రూంల విషయానికి వస్తే 2024 వరకు 2 వేల హోటళ్లు ఉండగా, ఇప్పుడు 5 వేలకు పెరిగాయి. రెస్టారెంట్లు గతంలో 200 ఉండగా, ఇప్పుడు 2 వేలకు పెరిగాయి. పేదవాడికి సంబంధించిన రిక్షాల సంఖ్య గతంలో 500లు ఉండగా, ఇప్పుడు 17 వేలకు పెరిగింది, వస్త్ర దుకాణాలు గతంలో 150 ఉండగా ఇప్పుడు 500 లకు పెరిగాయి. హోం స్టేలు, ఇళ్లలో పేయింగ్ గెస్ట్‌గా ఉండే హోం స్టేల సంఖ్య 1136కు పెరిగింది. గతంలో ఒక్కటి కూడా ఉండేది కాదు.'గుడి వృథా' వాదనలు తప్పుగా ఉన్నాయి. మందిరం టూరిజం ద్వారా బడులు, ఆసుపత్రుల నిధులు సొంతంగా వస్తున్నాయి. స్థానికుల ఆదాయం 5 రెట్లు పెరిగింది. ఇది సాంస్కృతిక విశ్వాసాలు ఆర్థిక ప్రగతికి దారి తీస్తాయని నిరూపిస్తోంది.

# అదిలాబాద్ కు కొత్త ఎయిర్ పోర్టు

అదిలాబాద్, ఫిబ్రవరి 20, ఆదిలాబాద్ జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతుంది. జిల్లాలో కొత్తగా ఎయిర్‌పోర్టు కానుంది. ఈ మేరకు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌ను ఎంపీ గోడం నగేష్ విడుదల చేశారు. త్వరలోనే భూసేకరణ పనులు ప్రారంభం అవుతాయని ఎంపీ వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మరికొన్ని ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ పనులు మె?దలయ్యాయి. తాజాగా.. ఆదిలాబాద్ విమానాశ్రయంపై కూడా కీలక అప్డేట్ వచ్చింది.ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌కు అనుమతి వచ్చిందని ఎంపీ గోడం నగేష్ వెల్లడించారు. త్వరలో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్ ప్రతిని మీడియా ముందు విడుదల చేశారు. ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మరో 10 వేల ఎకరాల గుర్తింపునకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులు రంగంలోకి దిగాక.. మాస్టర్ ప్లాన్‌లో కొంత మార్పులు కూడా జరిగే అవకాశం ఉందని చెప్పారు. జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అనంతరం సోషల్ మీడియాలోనూ ఈ విషయాలను వెల్లడించారు.'ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందింది. జిల్లా ప్రజలకు ఇది ఒక చారిత్రాత్మక మైలురాయి. దశాబ్దాలుగా ఈ ప్రాంతం ప్రజలు ఎయిర్ కనెక్టివిటీ కోసం ఎదురు చూస్తున్నారు. నేడు ఆ కల సాకారం కాబోతుంది. ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్‌ను ముందుకు తీసుకెళ్లాలనే ఆకాంక్ష నేడు కార్యరూపం దాల్చుతోంది. అధికారికంగా మాస్టర్ ప్లాన్ ఆమోదించారు. త్వరలోనే ఎయిర్‌పోర్టు నిర్మాణం పనులు ప్రారంభమవుతాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అనేక రంగాల్లో ముందడుగు వేస్తోంది. మౌలిక సదుపాయాలకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వాటి ఫలితమే ఈ ముందడుగు.స్థానిక ప్రజల దీర్ఘకాల డిమాండ్‌ను నిజం చేయటం కోసం నిరంతర కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ విమానాశ్రయం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే ఎక్కువ. ఇది ఆదిలాబాద్ జిల్లాకు ఒక మలుపు. మా జిల్లాను ప్రధాన నగరాలకు అనుసంధానిస్తుంది, స్థానిక వ్యాపారాలు, రైతులకు మద్దతు ఇస్తుంది, మా గిరిజన, అటవీ ప్రాంతాలకు పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది, కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఆదిలాబాద్ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.' అని గోడం నగేష్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

### యూఎన్ఐసిసి తో ఏపీ అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ ఢిల్లీలో జరుగుతోన్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ డైరెక్టర్ సమీర్ చౌహాన్తో భేటీ అయ్యారు. తరువాత యూఎన్ఐసిసి తో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

# కవిత పార్టీ టీపీజేపీ ?



హైదరాబాద్, ఫిబ్రవరి 20, ఈ ఏడాది మేలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. మే మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీ పేరు ప్రకటిస్తామని, పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని కూడా హింట్ ఇచ్చారామె. అంతేకాదు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని.. నా మొదటి ఛాయిస్ సిద్ధిపేట.. రెండో ఛాయిస్ బోధన్ అని కవిత చెప్పారు. ఈ క్రమంలో కవిత పార్టీ పేరు ఇదే అన్న ప్రచారం జరుగుతోంది. కవిత తన పార్టీ పేరును ుఖఏఖ గా నిర్ణయించినట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నామకరణం చేసినట్లుగా సమాచారం. తన పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని చెప్పిన కవిత.. అన్నట్లుగానే ఇప్పుడున్న తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చేస్తూ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నిర్ణయించారని తెలుస్తోంది. కార్మిక దినోత్సవం రోజైన మే 1న పార్టీ ఆవిర్భావ ప్రకటన చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇక పసుపు, ఎరుపు రంగుల్లో పార్టీ జెండాను రూపొందిస్తున్నట్లు సమాచారం. గతంలో టీడీపీ వెంట బీసీ ఓటు బ్యాంక్ ఉండేది. ఆ ఓటు బ్యాంక్ ను తనవైపు తిప్పుకునేలా పసుపు టచ్ ఇస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో నడుస్తున్న చర్చ.ఇక పార్టీ గుర్తుగా కాగడా లేదా కళ్లజోడు గుర్తుపై కవిత ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేట, బోధన్.. ఈ రెండు చోట్ల నుంచి కవిత బరిలోకి దిగుతారనే టాక్ వినిపిస్తోంది.ఆర్టీసి కార్మికుల సమ్మె విషయంలో బీఆర్ఎస్ పట్టించుకోలేదనే కోపం కార్మికుల్లో ఉంది. బిల్లుల చెల్లింపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంటే బీఆర్ఎస్ ప్రభుత్వం నయం. రెండేళ్లలో ఆర్టీసీలో సింగిల్ పర్మినెంట్ రిక్రూట్మెంట్ లేదని కవిత అన్నారు. ఫ్యూచర్‌లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఉండదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. ప్రధాన ప్రతిపక్షం మేమే అవుతాం.. చూస్తూ ఉండండి అంటూ కవిత అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి మేమే వస్తామని, ప్రయారిటీల ఆధారంగా మేము సమస్యలపై పోరాటం చేస్తున్నామని కవిత చెప్పుకొచ్చారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని కవిత స్పష్టం చేశారు. మా పార్టీ నేతలు మున్సిపాలిటీల్లో గెలిచిన తరువాత వాళ్లకు ఫోన్లు చేసి ఒత్తిడి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తుంది. కొత్త తరహా రాజకీయం కాంగ్రెస్ చేయడం లేదని కవిత అన్నారు.నేను పెట్టబోయే పార్టీ వ్యక్తుల మీద నడవదు.. వ్యవస్థల మీద నడవాలి. ప్రాంతీయ పార్టీ లీడర్ సెంట్రిక్ ఉంటుంది. కానీ, వ్యవస్థ నిర్మాణం జరగాలి. సైద్ధాంతిక పునాది ఉండాలని.. ఆ మేరకు పార్టీ నిర్మాణం ఉంటుందని కవిత చెప్పారు.ఆడవాళ్లు అని అవమానించొద్దు. షర్మిల ఈరోజు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారు. షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ఇక్కడ ప్రజలకు నచ్చలేదు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా..? నా లైన్లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది. తెలంగాణ వాదమే మా పార్టీ మొదటి లైన్ అని కవిత స్పష్టం చేశారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చిన వాళ్లు కేంద్ర మంత్రులు అయ్యారు. కొత్త తరానికి పెట్టబోయే పార్టీలో అవకాశం ఉంటుందని కవిత చెప్పారు

# కార్పోరేషన్ విభజనపై నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20, జీహెచ్ఎంసీ విభజనను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కేంద్రం జారీ చేసిన సర్క్యులర్‌కు విరుద్ధంగా జీహెచ్ఎంసీని విభజించారని పేర్కొంటూ ఓ వ్యక్తి.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేశారు. జనగణన ముగిసేవరకు జీహెచ్ఎంసీ విభజనపై స్టే ఇవ్వాలని పిటిషనర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇస్తూ విచారణను వాయిదా వేసింది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జీహెచ్ఎంసీ )ని విభజించి 3 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తూ.. ఇటీవలె రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో జీహెచ్ఎంసీతోపాటు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)లను కొత్తగా ఏర్పాటు చేసింది. అయితే ఈ విభజనకు వ్యతిరేకంగా హైదరాబాద్‌కు చెందిన గురువారెడ్డి అనే బిజినెస్‌మెన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నిబంధనలకు విరుద్ధంగా జీహెచ్ఎంసీని విభజించారని.. దీనిపై స్టే విధించాలని కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలె జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ జీవో నంబర్ 55 జారీ చేసింది. ఈ జీవో నంబర్ 55ను సవాల్ చేస్తూ గురువారెడ్డి హైకోర్టుకెక్కారు. కేంద్ర ప్రభుత్వం 2027లో జనాభా లెక్కలు చేపట్టనుంది. ఈ నేపథ్యంలోనే ఈ జనాభా లెక్కలకు సంబంధించి కేంద్రం జారీ చేసిన సర్క్యులర్‌కు ఈ జీహెచ్ఎంసీ విభజన విరుద్ధమని పిటిషనర్ వాదించారు. అదే సమయంలో దేశంలో జనగణన పూర్తి అయ్యే వరకు ఈ జీవో నంబర్ 55పై స్టే విధించాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.జనగణన పూర్తయ్యే వరకు జీహెచ్ఎంసీని విభజించకుండా ఇంతకుముందు ఎలా ఉందో అలాగే యథావిధిగా ఉంచాలని హైకోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. అటు కేంద్ర ప్రభుత్వంతోపాటు.. ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా నోటీసులు జారీ చేసింది. ఈ జీహెచ్ఎంసీ విభజనకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై తర్వాతి విచారణను 3 వారాలకు వాయిదా వేస్తూ కోర్టు నిర్ణయం వెల్లడించింది

# హైదరాబాద్‌లో హాట్ కేకుల్లా ప్లాట్లు..

## 14 ప్లాట్ల వేలంతో రూ.14.75 కోట్ల ఆదాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 20, హైదరాబాద్‌లో ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్లకు నిర్వహించిన వేలంలో భారీ ధర పలికాయి. 14 ప్లాట్లను వేలం వేయగా.. ఏకంగా రూ.14.75 కోట్ల ఆదాయం సమకూరింది. చదరపు గజానికి కనీస ధర రూ.32 వేలు నిర్వహించగా.. గరిష్ఠంగా రూ.51 వేలకు విక్రయం అయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక మరో విడత వేలం ఈనెల 23న నిర్వహించనున్నారు.శరవేగంగా డెవలప్ అవుతున్న హైదరాబాద్ మహా నగరంలో ఖాళీ ప్లాట్లు దొరకడమే గగనం అయిపోయింది. ప్లాట్లు కొనాలంటే నగర శివార్లకు వెళ్లాల్సిందే. అది కూడా భారీగా ధరలు పెట్టాల్సిందే. ఇక నగరం నడిబొడ్డున ప్లాట్లు కొనాలంటే కోట్ల రూపాయలు కుమ్మరించాల్సిందే. ఇక అప్పుడప్పుడూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేలంలో స్థలాలు అత్యధిక పలికి రికార్డుల్లోకి ఎక్కిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న ఖాళీ ప్లాట్లకు నోటిఫికేషన్ విడుదల చేసి.. తాజాగా వేలం నిర్వహించగా.. కళ్లు చెదిరే ఆదాయం వచ్చింది.హైదరాబాద్ నగర శివారు అయిన రాజేంద్ర నగర్ మండలంలో ఓపెన్ ప్లాట్లకు వేలం నిర్వహించారు. లక్ష్మీగూడలోని హౌసింగ్ బోర్డు ప్లాట్లను అమ్మకానికి పెట్టగా.. భారీ ఎత్తున స్పందన వచ్చినట్లు బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్ తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. అక్కడ ఉన్న 14 ప్లాట్లను తాజాగా బహిరంగ వేలం జరిపారు. ఈ ప్లాట్ల విక్రయించడానికి సంబంధించి ఈనెల 2వ తేదీన హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది.బహిరంగ వేలం పాట నిర్వహించగా.. అందులో 49 మంది కొనుగోలుదారులు హాజరయ్యారు. మొదట ఈ భూములకు చదరపు గజానికి రూ.32 వేలను కనీస ధరగా హౌసింగ్ బోర్డు నిర్ణయించింది. ఇక వేలంలో అనూహ్యంగా చదరపు గజం ధర గరిష్ఠంగా రూ.51 వేలు పలికి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ క్రమంలోనే ఏకంగా 14 ప్లాట్ల హాట్ కేకుల్లా విక్రయం అయ్యాయి.ఈ ప్లాట్లను అమ్మడం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్ వెల్లడించారు. హౌసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో ఈ బహిరంగ వేలాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇక ఈ వేలంలో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలికింది. దీంతో సగటున ఒక్కో చదరపు గజం రూ.44,285కు విక్రయం అయినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.మరోవైపు.. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లను వేలం వేయడానికి హౌసింగ్ బోర్డు ఇటీవలె నోటిఫికేషన్ విడుదల చేసింది. గచ్చిబౌలి, లింగంపల్లి, కూకట్‌పల్లి, చింతల్, కుత్బుల్లాపూర్, నిజాంపేట ప్రాంతాల్లో ఈ ప్లాట్లు ఉన్నట్లు వెల్లడించింది. భరత్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద 1106 గజాలు.. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో 266 గజాలు.. బౌరంపేటలో 2,600 గజాలు, చింతల్ హౌసింగ్ బోర్డు కాలనీలో 6 ప్లాట్లు.. గచ్చిబౌలి హౌసింగ్ బోర్డు కాలనీలో 3 ప్లాట్లు, నిజాంపేటలో ఒక ప్లాటు ఉందని తెలిపారు. ఈ స్థలాలకు ఈనెల 23వ తేదీన వేలం నిర్వహించనున్నట్టు వీపీ గౌతమ్ తెలిపారు. వేలం రోజు ఉదయం నాటికి డీడీ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు.

### నీలగిరి బ్లాక్ భవనంలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ అమీర్ పేటలోని మైత్రివనం సమీపంలోని నీలగిరి బ్లాక్ భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటనలో దట్టమైన పొగలు వెలువడుతుండటంతో జనాలు బయటికి పరుగులు తీసారు. కొంతమంది విద్యార్థులు నాలుగవ అంతస్తులోని ఇన్స్టిట్యూట్ లో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. పైన చిక్కుకున్న వారిని బాల్కనీ నుండి కాపాడే ప్రయత్నం చేసారు.

# మేడ్ ఇన్ ఇండియా గ్లాసెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఒక ప్రత్యేకమైన స్మార్ట్ గ్లాసెస్ ధరించి కనిపించారు. సర్వమ్ కేజ్ అని పిలిచే ఈ గ్లాసెస్‌ను భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ అభివృద్ధి చేసింది. ఇవి సాధారణ గ్లాసెస్ కాదు, కానీ మానవుడిలా తక్షణమే వినగల, అర్థం చేసుకుని స్పందించగల స్మార్ట్ పరికరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారబోతోందని సూచిస్తుంది.సర్వం కేజ్ లాంటి స్మార్ట్ గ్లాసెస్ భవిష్యత్తులో మన జీవితాలను గణనీయంగా మార్చగలవని నిపుణులు భావిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రజల పనిని సులభతరం చేస్తుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. విద్యలో, విద్యార్థులు దీనిని నేర్చుకోవడానికి ఉపయోగించవచ్చు. ఆరోగ్య సంరక్షణలో, వైద్యులు రోగి సమాచారాన్ని తక్షణమే యాక్సెస్ చేయగలరు. వ్యాపారంలో, ఇది ప్రజలు వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా, ఈ సాంకేతికత డిజిటల్, వాస్తవ ప్రపంచానికి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మనకు ఇకపై ప్రత్యేక పరికరం అవసరం లేదు, బదులుగా, అదే పరికరం అన్ని సమయాల్లో మనతో ఉంటుంది. ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఒక ప్రత్యేకమైన స్మార్ట్ గ్లాసెస్ ధరించి కనిపించారు. సర్వమ్ కేజ్ అని పిలిచే ఈ గ్లాసెస్‌ను భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ అభివృద్ధి చేసింది. ఇవి సాధారణ గ్లాసెస్ కాదు, కానీ మానవుడిలా తక్షణమే వినగల, అర్థం చేసుకుని స్పందించగల స్మార్ట్ పరికరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో ఏఐ మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారబోతోందని సూచిస్తుంది.సర్వమ్ కేజ్ అనేది ఏఐ–ఆధారిత స్మార్ట్‌గ్లాస్, దీనిని ధరించినప్పుడు, వినియోగదారునికి వ్యక్తిగత డిజిటల్ అసిస్టెంట్ ఉన్న అనుభవాన్ని అందిస్తుంది. ఈ పరికరం నిజ సమయంలో పనిచేస్తుంది. అంటే మీరు ఏమి చూస్తున్నారో లేదా చెబుతున్నారో అది తక్షణమే అర్థం చేసుకుంటుంది, ప్రతిస్పందిస్తుంది. ఇప్పటివరకు మం మొబైల్ ఫోన్లు లేదా కంప్యూటర్ల ద్వారా ఏఐని ఉపయోగించాము. కానీ ఈ గ్లాసెస్ ఏఐని నేరుగా మన కళ్ళకు తీసుకువస్తున్నాయి. ఇది నిరంతరం స్క్రీన్‌ను చూడవలసిన అవసరాన్ని తొలగిస్తుంది, ఇది మన పనిని చాలా సులభతరం చేస్తుందంటున్నారు నిపుణులు.న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా ఇండియన్ ఏఐ స్టార్టప్ సర్వమ్ ఏఐ తన రాబోయే స్మార్ట్‌గ్లాసెస్ సర్వమ్ కేజ్ గురించి వివరించారు. కంపెనీ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ ఈ పరికరం ఏఐని నేరుగా రోజువారీ జీవితంలోకి తీసుకురావడానికి రూపొందించినట్లు ఒక టీజర్ వీడియోను విడుదల చేశారు. ఈ స్మార్ట్‌గ్లాసెస్ ధరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను కూడా వేదికపై షేర్ చేశారు. కంపెనీ ప్రకారం, ప్రధానమంత్రి మొదట వాటిని ప్రయత్నించారు.సర్వమ్ కేజ్‌అతిపెద్ద బలం దాని స్మార్ట్ ఫీచర్లలో ఉంది. ఇవి సాధారణ గాడ్జెట్‌ల నుండి వేరు చేస్తాయి. ఇది మీ ముందు ఉన్న దాన్ని చూడగల చిన్న కెమెరాను కలిగి ఉంటుంది. ఇది రికార్డ్ చేయడమే కాకుండా, ఏఐతో అర్థం చేసుకుని ప్రతిస్పందిస్తుంది. మీరు ఏదైనా అడిగితే, ఈ గ్లాసెస్ తక్షణమే సమాచారాన్ని అందించగలవు. మరో ప్రత్యేకత ఏమిటంటే ఇది పూర్తిగా వాయిస్ ద్వారా పని చేస్తుంది. మీరు ఏ బటన్లను నొక్కాల్సిన అవసరం లేదు. ఇది మీరు చెప్పేది అర్థం చేసుకుంటుంది. దానికి అనుగుణంగా స్పందిస్తుంది. ఇది ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానం అంతగా తెలియని వారికి ఉపయోగించడం చాలా సులభం చేస్తుంది.మరో ముఖ్యమైన లక్షణం రియల్–టైమ్ ప్రతిస్పందన. దీని అర్థం మీరు ఏ ప్రశ్నకైనా తక్షణ ప్రతిస్పందనను పొందుతారు. మీరు దిశలను అడిగినా లేదా సమాచారం అవసరమైనా, ప్రతిదీ ఆలస్యం లేకుండా సహాయపడుతుంది. అదనంగా, ఈ గ్లాసెస్ ఫోటోలు, వీడియోలను కూడా రికార్డ్ చేయగలవు. మీరు మీ ఫోన్‌ను బయటకు తీయవలసిన అవసరం లేదు. మీరు చూస్తున్న వాటిని నేరుగా రికార్డ్ చేయవచ్చు. ఈ ఫీచర్ ముఖ్యంగా ప్రయాణించే లేదా కంటెంట్‌ను సృష్టించే వారికి ఉపయోగపడుతుంది.మరో ప్రత్యేక లక్షణం ఏమిటంటే దీనికి స్క్రీన్ అవసరం లేదు. ఇది ఆడియో ద్వారా సమాచారాన్ని అందిస్తుంది, మీ దృష్టిని, మీ పరిసరాలను కేంద్రీకరించి ఉంచుతుంది. ముఖ్యంగా, ఈ పరికరం భారతీయ భాషల కోసం కూడా అభివృద్ధి చేయడం జరుగుతోంది. దీని అర్థం ఇది హిందీ సహా ఇతర భాషలలో పనిచేయగలదు. ఇది భారత్ వంటి దేశానికి చాలా ముఖ్యమైనది.భారత్ మండపంలో జరిగిన ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ స్మార్ట్ గ్లాసెస్ ధరించి వాటి గురించి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి మోదీ కొత్త టెక్నాలజీని ఉపయోగించినప్పుడు, అది దాని ప్రాముఖ్యతను ప్రదర్శించింది. భారతదేశంలో అభివృద్ధి చేసిన టెక్నాలజీలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, స్వావలంబన కోసం కృషి చేస్తోందని ఇది సూచిస్తుంది. సర్వం ఏఐ వ్యవస్థాపకుడు దీనిని ఒక పెద్ద విజయంగా అభివర్ణించారు.సర్వమ్ ఈ స్మార్ట్ గ్లాసెస్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, అనేక రంగాలలో కూడా పనిచేస్తోంది. ఈ కంపెనీ భారతీయ భాషల కోసం స్పీచ్ మోడల్‌లను అభివృద్ధి చేస్తోంది. అదనంగా, ఇది డాక్యుమెంట్లను డిజిటలైజ్ చేయడంలో సహాయపడే సర్వమ్ అక్షర్, వివిధ భాషలలో కంటెంట్‌ను సృష్టించడంలో సహాయపడే సర్వమ్ స్టూడియో వంటి ఇతర ఉత్పత్తులను అభివృద్ధి చేసింది. సారస్ అనే స్పీచ్ మోడల్ కూడా అభివృద్ధి చేయడం జరిగింది. ఇది స్వరాలను బాగా గుర్తించగలదు. ఇవన్నీ భారతదేశం కోసం ప్రత్యేకంగా దాని ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యవస్థలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.భారత ప్రభుత్వం ఏఐని ప్రోత్సహించడానికి మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ కింద వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. దేశంలో ఏఐ పరిశోధనను బలోపేతం చేయడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, కొత్త టెక్నాలజీలను అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఈ మిషన్ కింద, భారతీయ భాషా ఆధారిత ఏఐ నమూనాలను అభివృద్ధి చేయడానికి అనేక బృందాలను ఎంపిక చేశారు. పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేయడానికి వేలాది ఉఖజ లు కూడా అందుబాటులో ఉంచారు. సర్వం కేజ్ వంటి ఉత్పత్తులను ఈ మిషన్‌లో భాగంగా పరిగణించవచ్చు, భారతదేశం ఇప్పుడు ఏఐ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఇది నిరూపిస్తుంది.సర్వం కేజ్ లాంటి స్మార్ట్ గ్లాసెస్ భవిష్యత్తులో మన జీవితాలను గణనీయంగా మార్చగలవని నిపుణులు భావిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రజల పనిని సులభతరం చేస్తుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. విద్యలో, విద్యార్థులు దీనిని నేర్చుకోవడానికి ఉపయోగించవచ్చు. ఆరోగ్య సంరక్షణలో, వైద్యులు రోగి సమాచారాన్ని తక్షణమే యాక్సెస్ చేయగలరు. వ్యాపారంలో, ఇది ప్రజలు వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా, ఈ సాంకేతికత డిజిటల్, వాస్తవ ప్రపంచానికి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మనకు ఇకపై ప్రత్యేక పరికరం అవసరం లేదు, బదులుగా, అదే పరికరం అన్ని సమయాల్లో మనతో ఉంటుంది.

## మళ్లీ తెరపైకి సెంటిమెంట్

హైదరాబాద్, ఫిబ్రవరి 20, తెలంగాణ రాజకీయాలు మరోసారి సెంటిమెంట్ చుట్టూ తిరుగుతున్నాయి. దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని పాలించిన భారత్ రాష్ట్ర సమితి, ప్రస్తుతం అధికారాన్ని కోల్పోయిన తర్వాత మళ్ళీ పాత అస్త్రాన్నే నమ్ముకుందా? అంటే అవుననే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. కేసీఆర్ సెంటిమెంట్ రాజకీయాలపై ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారాయి.కడియం శ్రీహరి ప్రధానంగా కేసీఆర్ సెంటిమెంట్ వైఖరిని తప్పుపట్టారు. తెలంగాణ సెంటిమెంట్ అనేది కేసీఆర్ సొత్తు కాదని స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో సెంటిమెంట్ ప్రజల ఆకాంక్ష అని, కానీ ఇప్పుడు అది కేవలం రాజకీయ మనుగడ కోసం వాడుకుంటున్న సాధనంగా మారిందని ఆయన ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు లేని సెంటిమెంట్, ఓడిపోయిన వెంటనే కేసీఆర్‌కు గుర్తుకు రావడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కంటే భావోద్వేగాల ద్వారానే పబ్బం గడుపుకోవాలని చూడటం సరికాదనేది శ్రీహరి వాదన. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, ప్రతిసారీ సెంటిమెంట్ పేరుతో ఓట్లు అడగడం చెల్లదని ఆయన హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో 'తెలంగాణ ఆత్మగౌరవం' అనే అంశం బీఆర్ఎస్‌కు శ్రీరామరక్షగా నిలిచింది. అయితే, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 'మార్పు' నినాదంతో అధికారంలోకి రావడంతో, బీఆర్ఎస్ తన పట్టును కోల్పోయింది. అయితే అసెంబ్లీ ఎన్నికలైనా, పార్లమెంటు ఎన్నికలైనా, చివరకు స్థానిక సంస్థల ఎన్నికలైనా కేసీఆర్ మళ్ళీ "తెలంగాణకు అన్యాయం జరుగుతోంది" లేదా "ఆంధ్ర పెత్తనం పెరుగుతోంది" అనే భావజాలాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని కడియం శ్రీహరి తప్పుబడుతున్నారువరుస ఓటములతో నిరాశలో ఉన్న పార్టీ శ్రేణులను ఏకం చేయడానికి బీఆర్ఎస్ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోంది. తమ ప్రభుత్వ వైఫల్యాల నుంచి పక్కదారి మళ్ళించే వ్యూహం కూడా ఇందులో దాగి ఉంది. అధికార కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపే క్రమంలో సెంటిమెంట్‌ను జోడించి ప్రజల్లోకి వెళ్లడం ద్వారా లబ్ది పొందాలనేది వ్యూహంగా కనిపిస్తోంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా 'ప్రాంతీయ పార్టీయే రక్షణ' అనే భావనను బలోపేతం చేయడం ముఖ్య ఉద్దేశం.కడియం శ్రీహరి ఒకప్పుడు బీఆర్ఎస్‌లో కీలక నేతగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన ఆయుధంగా మారాయి. కడియం వంటి సీనియర్ దళిత నాయకుడు కేసీఆర్‌ను వ్యతిరేకించడం వల్ల, గతంలో బీఆర్ఎస్ వైపు ఉన్న సామాజిక వర్గాల్లో పునరాలోచన మొదలయ్యే అవకాశం ఉంది. కేసీఆర్ మాటలకు మునుపటి పదును లేదని, ఆయన మాటల్లో నిజాయితీ లేదని ప్రజలకు వివరించడంలో కడియం సఫలమవుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో సెంటిమెంట్ అనేది ఎప్పుడూ ఒక పదునైన కత్తి లాంటిది. అయితే, అభివృద్ధి, నిరుద్యోగం, సంక్షేమం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వస్తున్న ప్రస్తుత తరుణంలో, కేవలం సెంటిమెంట్‌తోనే గట్టెక్కడం బీఆర్ఎస్‌కు సవాలుతో కూడుకున్న పని. కడియం శ్రీహరి చేసిన ఘాటు విమర్శలు, కేసీఆర్ భవిష్యత్తు రాజకీయ వ్యూహాలను ఏ మేరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. ప్రజలు ఇప్పుడు 'భావోద్వేగాల' కంటే 'ఫలితాల'కే ప్రాధాన్యత ఇస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## అజారుద్దీన్ కు పదవీ గండం



హైదరాబాద్, ఫిబ్రవరి 20, అనూహ్యంగా మంత్రి అయిన అజారుద్దీన్‌ను పదవీ గండం వెంటాడుతోంది. గతేడాది జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటికే మూడున్నర నెలలు గడిచిపోయింది. కానీ అజార్ ఇప్పటివరకు అటు అసెంబ్లీకి కానీ..ఇటు మండలికి కానీ ఎన్నిక కాలేదు. ఆరు నెలల్లోపు ఏదో సభకు ఎన్నిక కాకపోతే ఆయన పదవి ఊస్ట్ అవడం పక్కా.దీంతో అజారుద్దీన్ విషయంపై కాంగ్రెస్ పెద్దలు పెద్ద కసరత్తే చేస్తున్నారట. అజారుద్దీన్‌ను పదవీ గండం నుంచి గట్టెక్కించేందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ స్కెచ్ వేస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా వ్యూహాలకు పదును పెడుతున్నారట. ఈ దెబ్బతో ఇటు రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ, త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి మార్గం సుగమమం కానున్నట్లు తెలుస్తోంది.అజారుద్దీన్ను ఎమ్మెల్సీగా చేసే ఆలోచనలోనే మంత్రివర్గంలోకి తీసుకుంది ప్రభుత్వం. కానీ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై సస్పెన్స్ వీడటం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్ కోదండరాం, అమిర్ అలీ ఖాన్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం నామినేట్ చేసింది. వీరి నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ప్రొఫెసర్ కోదండరాం, అమిర్ అలీఖాన్ నియామకం చెల్లదని వారి పదవులను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది.గత ఏడాది ఆగస్ట్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై చర్చించిన మంత్రిమండలి ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గవర్నర్‌కు ఫైల్ పంపింది. అయితే కోదండరాం, అమిర్ అలీఖాన్ నియామకంపై వేసిన కేసులో తాము తుది తీర్పు ఇచ్చేంత వరకు కొత్త నియామకాలు చేపట్టొద్దని సుప్రీంకోర్టు చెప్పడంతో కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. అయితే ఇంతలోపే అజారుద్దీన్ మంత్రిగా పదవి చేపట్టి ఆరు నెలుల పూర్తి అయ్యే పరిస్థితి వస్తుంది. దీంతో కొత్త ఫార్ములాకు ప్లాన్ చేస్తున్నారట సీఎం రేవంత్.వచ్చే ఏప్రిల్ 30 నాటికి అజారుద్దీన్ ఎమ్మెల్సీగానో లేదా ఎమ్మెల్యేగానో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. అలా చేయకుంటే మంత్రి పదవికి గండం తప్పదు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా శాసనసభకు ఎలాంటి ఎన్నికలు లేకపోవడంతో ఇక ఎమ్మెల్సీగానే ఎన్నిక కావాల్సి ఉంది. అయితే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశం సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉంది. ప్రొ.కోదండరామ్, అజారుద్దీన్ను ఎమ్మెల్సీగా నియమించాలని క్యాబినెట్ నిర్ణయించినా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో సస్పెన్స్ కొనసాగుతోంది. అజారుద్దీన్ను పదవీగండం నుంచి గట్టెక్కించేందుకు..రేవంత్ వ్యూహాన్ని రచిస్తున్నారట. ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా ఉన్నవారిలో ఒకరి చేత రాజీనామా చేయించి వారి స్థానంలో అజారుద్దీన్కు మండలికి పంపించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్సీగా రాజీనామా చేయబోయే నేతకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసే అవకాశం ఉందట. అయితే అజారుద్దీన్ కోసం ఎమ్మెల్సీ సీటుకు రాజీనామా చేసే నేత ఎవరో.? రాజ్యసభకు వెళ్లేదెవరో.? వేచి చూడాలి.

## పొలిటికల్ ఫైట్‌లో నలిగిపోతున్న అమాత్యులు

కరీంనగర్, ఫిబ్రవరి 20, ఆ నియోజకవర్గ రాజకీయాలు ఓ మంత్రికి హెడెక్‌గా మారాయి. కనీసం మంత్రి పదవి దక్కిందన్న సంతోషాన్ని కూడా దూరం చేస్తున్నాయట. సీనియర్ నేతకు.. ఎమ్మెల్యేకు మధ్య జరుగుతున్న పొలిటికల్ ఫైట్‌లో అమాత్యుల వారు నలిగిపోతున్నారట. అధిష్టానం నిర్ణయాన్ని తప్పుపట్టలేక?గురువు గారి మాట జవదాటలేక ఆయన సఫర్ అవుతున్నారట. గురువు తరపున వకాల్తా తీసుకోని అధిష్టానం దగ్గర వాదించలేకపోతున్నారట. ఇద్దరు నేతల మధ్య మంత్రి పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా మారిందనే చర్చ సాగుతుంది. ఇంతకు ఎవరా మంత్రి? ఆయనకొచ్చిన బాధేంటి?వరుస ఓటముల తర్వాత ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా గెలిచిన అడ్లూరి లక్ష్మణ్‌కు..రెండో విడత క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి దక్కింది. ఇన్నేళ్ల తన కష్టానికి ఫలితం దక్కిందనుకుంటున్న సందర్భంలో..జగిత్యాల జగడం ఆయనకు హెడెక్‌గా మారిందట. సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్, తన గురువు అయిన మాజీమంత్రి జీవన్ రెడ్డి మధ్య నడుస్తోన్న పొలిటికల్ వార్‌లో అడ్లూరి ఇబ్బంది పడాల్సి వస్తోందట. కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే సంజయ్‌కి సపోర్ట్‌గా నిలుస్తుండటంతో..జీవన్ రెడ్డికి పట్టలేనంత ఆగ్రహన్ని తెప్పిస్తుంది. జీవన్ రెడ్డిని కాదని..సంజయ్‌తో కలిసి నడవడాలంటే మంత్రి ఇబ్బంది పడుతున్నారట. తప్పని పరిస్థితుల్లో నడవాల్సి వస్తే?గురువు గారి గుస్సాకు గురి కావాల్సి వస్తుందట.జగిత్యాలలో అన్నీ తానై నడిపించిన కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి 2023లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కుమార్ హస్తం పార్టీతో దోస్తీ కట్టారు. దీంతో తమను నమ్ముకుని వచ్చారని సంజయ్‌కి హస్తం పార్టీ పెద్దలు ప్రయారిటీ ఇస్తున్నారట. ఇది జీవన్‌రెడ్డికి ఏ మాత్రం నచ్చట్లేదట. ఎప్పటికప్పుడు మంత్రులు, సమీక్షలు..వేదిక ఏదైనా తన నిరసనను వ్యక్తం చేస్తున్నా..అధిష్టానం మాత్రం జీవన్ రెడ్డిని పట్టించుకోవడం లేదనే టాక్ వినిపిస్తోంది. జగిత్యాల జిల్లా మంత్రిగా వ్యవహరిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ ఇద్దరి మధ్య నలిగిపోతున్నారట. జగిత్యాల జగడంలో ఇన్వాల్వ్ కావాలంటేనే జంకుతున్నారట.

ఒక్క అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాత్రమే కాదు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా జగిత్యాలకు రాకుండానే తిరుగు ప్రయాణమవుతున్నారు. సీనియర్ నేతలే జీవన్ రెడ్డిని ఫేస్ చేయడానికి వెనకాముందు ఆడుతున్నారంటే?ఇక అడ్లూరి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. జగిత్యాలలో జరిగే అధికారిక కార్యక్రమాలకు హాజరు కావాలంటే అడ్లూరి ఆలోచిస్తున్నారట. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం లోకల్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి పాల్గొనాలి. లేకపోతే ప్రోటోకాల్ ఉల్లంఘన కింద విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. సంజయ్ కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి సపోర్ట్ ఉందనే కారణంతో ..మంత్రి కూడా సైలెంట్‌గా తన పని తాను చేసుకుంటున్నారట. ఇదే సందర్భంలో జీవన్ రెడ్డికి మద్దతుగా నిలిచి అధిష్టానాన్ని తప్పుపట్టలేని పరిస్థితిలో ఉన్నారట. అధిష్టానాన్ని ఎదిరించడం నాతో సాధ్యమేనా అంటూ గురువు జీవన్ రెడ్డికి సమాధానమిస్తున్నారట. అయినా సరే పార్టీ నిర్ణయాన్ని తప్పుపడుతున్న సందర్భంలో మంత్రి అడ్లూరిపై కూడా జీవన్ రెడ్డి ఓపెన్‌గానే ఫైర్ అవుతూనే ఉన్నారు.

ఎదురు సమాధానం చెప్పలేక మౌనంగా మిన్నకుండి పోతున్నారట మంత్రిగారు. అధిష్టానం గీసిన లక్ష్మణ రేఖ దాటకుండా..తన గురువుకు న్యాయం చేయాలంటున్నారట. జీవన్‌రెడ్డికి ఏదో ఒక ప్రోటోకాల్ పదవి ఇవ్వాలంటూ అధిష్టానం దగ్గర పట్టుపడుతున్నారట అడ్లూరి. ఇటీవల జీవన్ రెడ్డి విమర్శల దాడి పెంచుతుండటంతో పాటు..ఆయన ఆగ్రహాన్ని చల్లార్చేందుకు తెరవెనుక ప్రయత్నాల్లో బిజీ అయిపోయారట మంత్రిగారు.ఏదైనా గురువు కోసం జీవన్‌రెడ్డి పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరగడం ఆసక్తికరంగా మారింది. జీవన్ రెడ్డి ఇష్యూ సాల్వ్ అయితేనే అడ్లూరి కళ్లల్లో మంత్రి దక్కిందన్న ఆనందం కనిపించే అవకాశం ఉందంటున్నారు. లేకపోతే మిగితా మంత్రుల బాటలో ఆయన కూడా జీవన్‌రెడ్డి కనిపిస్తే చాలు సైడ్ పోవాల్సిందే అంటున్నారు.

## డబ్బా కొట్టుకోవడానికి ఏముంది ఎమ్మెల్యే కోమటిరెడ్డి



హైదరాబాద్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు సంధించారు. ఇటీవల ముగిసిన మునిసిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ అధికార పార్టీకే అనుకూలంగా ఉంటాయని అన్నారు. పనులు కావాలి కాబట్టి సర్పంచ్, మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక శాతం అధికార పార్టీకే ప్రజలు ఓటు వేస్తారు. ఇందులో డబ్బా కొట్టుకోవడానికి ఏముందని ప్రశ్నించారు.

## నేడు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

### –మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష

మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. యునెస్కో 1999 ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినంగా ప్రకటించింది. 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. బంగ్లాదేశీయులు (అప్పటి తూర్పు పాకిస్తానీయులు ) చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏట ఈ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. 1947 లో భారత దేశం, పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు పాకిస్తాన్ రెండు భౌగోళికంగా వేర్వేరు భాగాలు ఏర్పడింది. ఒకటి తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుతం బంగ్లాదేశ్ అని పిలుస్తారు) రెండవది పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుతం పాకిస్తాన్ అని పిలుస్తారు). సంస్కృతి, భాష మొదలైన వాటిలో రెండు ఒకదానికొకటి చాలా భిన్నంగా ఉండేవి. ఈ రెండు భాగాలను భారతదేశం వేరు చేసింది.తూర్పు పాకిస్తాన్ (ఇప్పుడు బంగ్లాదేశ్), పశ్చిమ పాకిస్తాన్ (ఇప్పుడు పాకిస్తాన్ ) కలిపి మెజారిటీ ప్రజలు బెంగాలీ లేదా బంగ్లా భాష ఎక్కువగా మాట్లాడేవారు.1948 లో అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూను పాకిస్తాన్ జాతీయ భాషగా ప్రకటించింది. దీనికి తూర్పు పాకిస్తాన్ ప్రజలు అభ్యంతరం తెలిపారు.తూర్పు పాకిస్తాన్ జనాభాలో ఎక్కువ భాగం బెంగాలీ మాట్లాడతారు. ఉర్దూతో పాటు బెంగాలీ కూడా జాతీయ భాషలలో ఒకటిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ధీరేంద్రనాథ్ దత్తా 1948 ఫిబ్రవరి 23 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో లేవనెత్తారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) నిరసనలు చేపట్టారు. భాష సమాన హోదా కోసం ఉద్యమం చేపట్టారు. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం 144 సెక్షన్, ర్యాలీలు, మొదలైనవి ఢాకా నగరంలో నిషేధించింది. ఢాకా విశ్వవిద్యాలయం విద్యార్థులు, సాధారణ ప్రజల సహకారంతో భారీ ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేశారు.1952 ఫిబ్రవరి 21 న ర్యాలీలో పాల్గొన్న వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సలాం, బర్కాట్, రఫీక్, జబ్బర్, షఫియూర్ మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. చరిత్రలో ఇది చాలా అరుదైన సంఘటన, ప్రజలు తమ మాతృభాష కోసం ప్రాణాలను అర్పించారు. పోలీసుల దాడికి నిరసనగా ముస్లిం లీగ్ అదే రోజు పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేశారు. ఉద్యమం పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం చివరకు దిగి వచ్చింది. 1954 మే 8 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో బెంగాలీని రాష్ట్ర భాషలలో ఒకటిగా స్వీకరించారు. 1956 లో పాకిస్తాన్ మొదటి రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు, ఆర్టికల్ 214 లో బెంగాలీ ఉర్దూలను పాకిస్తాన్ రాష్ట్ర భాషలుగా పేర్కొంది. 1971 లో బంగ్లాదేశ్ స్వతంత్రమైనప్పుడు, బెంగాలీ ఏకైక రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టబడింది. యునెస్కో బంగ్లా భాషా ఉద్యమం, మానవ భాష సాంస్కృతిక హక్కులను పురస్కరించుకుని 1999 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రకటించింది.

## వెంకటేశ్వర స్వామి ఫోటోలతో వైకాపా సభ్యులు మండలిలో మంత్రుల మండిపాటు

అమరావతి : వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని శాసనమండలి ఛైర్మన్ తిరస్కరించారు. వైకాపా సభ్యులు సభలోకి ప్లకార్డులు తీసుకురావడంపై టీడీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. కటేశ్వరస్వామి ఫోటోలు సభకు తీసుకురావడంపై మంత్రుల ఆగ్రహం వ్యక్తం చేసారు. విపక్ష సభ్యుల తీరుపై ఆగ్రహంతో మంత్రి పయ్యావుల కేశవ్ మైక్ ఎత్తేసారు. దేవుడంటే వైసీపీకి నమ్మకం, భయం లేవు. వైసీపీ సభ్యులు దేవుడ్ని రాజకీయాల్లోకి లాగి హిందువుల మనోభావాలు దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నారు. దేవుడి ఫోటోలను సభలోకి తెచ్చి ఇలా రచ్చ చేయడం సరికాదు.. దేశ చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగలేదని మంత్రి మండిపడ్డారు.

## ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న సర్..

!కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మిగిలిన 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (రాఎఖీ) 2026 ఏప్రిల్ నుండి ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తెలియజేసింది.ఈ మేరకు గురువారం ఈసీ కార్యదర్శి పవన్ దివాన్ లేఖ విడుదల చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ సవరణ ప్రక్రియ సజావుగా సాగేలా సాధ్యమైనంత త్వరగా సన్నాహక పనులను పూర్తి చేయాలని ముఖ్య ఎన్నికల అధికారులకు తెలియజేశారు.కమిషన్ ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో రాఎఖీ–సంబంధిత ఏర్పాట్లను పూర్తి చేసింది. ఏప్రిల్లో ఈప్రక్రియ మొదలు పెట్టడానికి సన్నాహాలు వేగవంతం చేశారు. నిజమైన ఓటర్లను గుర్తించేందుకు, అర్హతలేని, అక్రమ ఓట్లను తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ వంటి రాష్ట్రాల్లో 'సర్'ను పూర్తి చేసింది సీఈసీ. ఇప్పుడు మిగతా రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా 'సర్' చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో తెలంగాణ కూడా ఉంది.ఢిల్లీ, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లదాఖ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా అండ్ నగర్ హవేలి, డామన్ అండ్ డియులో ఏప్రిల్ నుంచి 'సర్' చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.'సర్'లో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ తిరిగి ఓటర్లను గుర్తిస్తారు. ఆ ఇంట్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఆధార్ వంటి ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు సమర్పించి ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చు. సరైన డాక్యుమెంట్లు లేని ఓట్లను తొలగిస్తారు.

## రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా రేర్ ఎర్త్ మినరల్ కారిడార్

**- అపార ఖనిజ వనరుల్ని అభివృద్ధికి వినియోగించుకుందాం**

**- గత ఐదేళ్లు మైనింగ్ రంగాన్ని దోపిడీ కోసం వాడుకున్నారు**

**- రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకంతో పాటు వేల్యూ ఎడిషన్ అత్యవసరం**

**- ఇంటిగ్రేటెడ్ వేల్యూ చైన్ ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించిన మంత్రి కొల్లు రవీంద్ర**

రాష్ట్ర భవిష్యత్తును సమగ్రంగా మార్చేలా మన ఖనిజ వనరుల్ని సద్వినియోగం చేసుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకరరావు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో సమాధానమిచ్చారు. ఉత్తరాంధ్ర సహా సుమారు 970 కి.మీల మేర ఉన్న సముద్ర తీరంలో అపారమైన సహజ సంపద ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపే అవకాశం లభిస్తుందన్నారు. అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ రీసెర్చ్‌పై ఆధారపడి దాదాపు 102 మిలియన్ టన్నుల నిల్వలతో రాష్ట్ర ప్రభుత్వం 7,762 హెక్టార్లలో 8 బీచ్ శాండ్ కలిగి ఉన్న ప్రాంతాలను గుర్తించింది. ఈ ప్రాంతాలను ఏపీఎండీసీకి రిజర్వ్ చేసేలా కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాం.

శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి డిపార్ట్ మెంట్ ఆఫ్ అటమిక్ ఎనర్జీ, కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ 97 మిలియన్ టన్నుల నిల్వతో గార మండలంలో 670 హెక్టార్లు, 239 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న రెండు బీచ్ శాండ్ ప్రాంతాలను ఏపీఎండీసీకి మైనింగ్ లీజు మంజూరు చేయడానికి సిఫార్సు చేశాం. గార మండలంలో 909 హెక్టార్లకుపైగా ఏకీకృత లీజు కోసం ఏపీఎండీసీకి ఎల్వోఐ జారీ చేసింది. మిగిలిన ఆరు బీఎస్ఎం బేరింగ్ ప్రాంతాల్లో డిపార్ట్ మెంట్ ఆఫ్ అటమిక్ ఎనర్జీ ఇటీవల 41 మిలియన్ టన్నుల నిల్వలు, ఎచ్చెర్ల రణస్థలం గార మండలాల్లో మూడు బీఎస్ఎం బేరింగ్ ప్రాంతాలకు మైనింగ్ లీజులను మంజూరు చేయడానికి ఏపీఎండీసీని నామినేట్ చేసింది. చట్టబద్ధమైన అనుమతులు పొందే ప్రక్రియ కొనసాగుతోంది. బీచ్ శాండ్ ఖనిజ నిక్షేపాలతో శ్రీకాకుళం జిల్లాలో అందుబాటులో ఉన్న 4 క్వారీ లీజులు క్వార్జ్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్, గ్రావెల్, రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ సహా మాంగనీస్ కోసం కాంపోజిట్ లైసెన్స్ కూడా అమలు చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో పేర్కొన్న ఖనిజాల కోసం 301 లీజులు 1359 హెక్టార్లు, మాంగనీస్ బ్లాక్ 152 హెక్టార్లలో విస్తరించి ఉంది.

రాష్ట్రంలో అత్యంత విలువైన బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలోని సహజ వనరుల్ని దోపిడీ కోసం వాడుకున్నారు. లీజు దారుల్ని బెదిరించి లాక్కున్నారు. పెనాల్టీలతో వేధింపులకు గురి చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లీజుదారులకు అండగా నిలుస్తూ.. అన్ని లీజుల్ని వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

కేంద్ర ప్రభుత్వం తాజాగా క్రిటికల్ మినరల్ పార్కులు ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు కారిడార్ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు కూడా చేశారు. మన దేశంలో విలువైన వనరులు ఉన్నప్పటికీ వాటిని ప్రాసెస్ చేసే వ్యవస్థ లేకుండా పోయింది. కానీ నేడు వాటిని ప్రాసెస్ చేసి వేల్యే యాడెడ్ పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. వనరుల్ని ఉత్పత్తి చేయడం కాకుండా.. ఇంటిగ్రేటెడ్ వేల్యూ చైన్ ఏర్పాటు ద్వారా రేర్ ఎర్త్ మినరల్స్ తయారీ వ్యవస్థకు కీలకంగా ఏపీని మార్చబోతున్నాం. దేశ వ్యాప్తంగా ఉన్న మోనోజైట్ నిల్వల్లో ఏపీలోనే 30 శాతానికి పైగా ఉన్నాయి. అయస్కాంతాల తయారీకి వినియోగించే నియోడైమియం, ప్రసియోడైమియం ఆధారమైన మోనోజైట్, ఏరోస్పేస్‌లో కీలక భూమిక పోషించే టైటానియం ఇల్మెనైట్, సిరామిక్స్ అండ్ న్యూక్లియర్ ఎనర్జీలో కీలకంగా ఉపయోగించే జిర్కాన్, పారిశ్రామిక రంగంలో ఉపయోగించే గార్నెట్ సిల్లిమనైట్ లాంటి ఖనిజాలు ఆంధ్రప్రదేశ్ తీరంలో అత్యంత కీలకంగా లభిస్తున్నాయి. మన సముద్ర తీరంలో లభించే సంపదను మన రాష్ట్ర అభివృద్ధికి, మన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## 800 రోజులు పూర్తయినా అమలు కాని ఆరు గ్యారెంటీలు



సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం ప్రారంభించారు.

హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయింది. ఆనాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి అందరూ బాండ్ పేపర్ల మీద రాసిచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ, 100 రోజులు కాదు కదా.. 800 రోజులు పూర్తయినా ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలవుతున్న దాఖలాలు లేవని అన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18% రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10,000, ఇంటర్ పాస్ అయితే రూ. 25,000, డిగ్రీకి రూ. 50,000, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి.. ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. కనీసం కేసీఆర్ గారు ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు కూడా రావడం లేదని అన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభకు సిద్దరామయ్య ని తీసుకొచ్చి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపింది. వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ అని చెప్పి రాహుల్ గాంధీ మాయమాటలు చెప్పారు. ఏటా రూ. 15,000 రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసింది. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్ను కేసీఆర్ రూ. 2,000 చేశారు. కానీ కాంగ్రెస్ నేతలు తాము డిసెంబర్లో గెలిచిన మరుసటి నెల నుంచే రూ. 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. 27 నెలలు గడుస్తున్నా ఆ 4000 పెన్షన్ రాలేదు.

ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత మరియు చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4,000 పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని డిమాండ్ చేస్తున్నాను. మహిళలందరికీ నెలకు రూ. 2,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు. ఇప్పటిదాకా ఒక్క మహిళకు కూడా ఆ డబ్బులు ఇవ్వలేదు. తక్షణమే ఈ బడ్జెట్లో మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా నిధులు కేటాయించాలని అన్నారు.

గత బడ్జెట్లో అసెంబ్లీలో గొప్పగా స్పీచులు దంచి, బల్లలు చరిచి చెప్పిన పథకాలు ఏవీ అమలు కాలేదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇప్పటికీ కూలీలకు డబ్బులు అందలేదు, పంటల బీమా రాలేదు. యువత కోసం ప్రవేశపెడతామన్న రాజీవ్ యువ వికాసం అమలు కాలేదు. ఏ ఒక్క యువతీయువకుడికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. బడ్జెట్లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారు. కనీసం ఈ బడ్జెట్లైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలి. రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా ఈ బడ్జెట్లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా

నాగర్ కర్నూల్ పెద్దకొత్తపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ కార్యాలయం ముందు రైతులు యూరియా కోసం బైఠాయించారు. యాప్ విధానం రద్దు చేసి మాన్యువల్ పంపిణీకి రైతులు డిమాండ్ చేసారు. యాప్లో నిమిషాల్లోనే "స్టాక్ లేదు" సందేశం వస్తోంది. బుక్ చేసుకునేలోపే యూరియా స్టాక్ అవుట్ అని వస్తోంది. స్మార్ట్ఫోన్లు లేని రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పంటకాలంలో ఎరువులు అందకపోతే భారీ నష్టం ప్రమాదంవాటిల్లుతుంఇ. యాప్ విధానం వల్ల మధ్యవర్తులకు లాభమని రైతుల ఆరోపణ. వెంటనే చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

## ఏ సమస్య ఉన్న దృష్టికి తీసుకురండి

కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలి అని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారంకమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డును స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, స్థానిక 3వ వార్డు సభ్యులు గొట్టే సరిత సంపత్ లు శుక్రవారం సందర్శించినారు. వార్డులో ఎక్కడ ఏమి సమస్యలు ఉన్నాయో పరిశీలించారు. వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అలాగే ఈ వార్డు సందర్శన కార్యక్రమంలో వార్డు సభ్యులు పచ్చునూరి రాజు, మిట్ట సందీప్ లతో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రజలకుఇబ్బందిలేకుండా చేస్తాం.

కమాన్ పూర్ జూలపల్లి ములకలపల్లి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గ్రామ సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్, ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ లు పేర్కొన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి గ్రామ రహదారికి ఇరుపక్కల పిచ్చి మొక్కలు మరియు పొదలు పెరగడంతో గ్రామస్తుల సూచన మేరకు ముళ్ళ పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో శుక్రవారం గ్రామంలోకి వెళ్లే రహదారి పూర్తిగా వదలను తొలగించి ప్రజలకు సౌకర్యంగా మార్చారు. దీంతో ములకలపల్లి వాసులు గ్రామ సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయి కుమార్ కు ఉప సర్పంచ్ గడ్డం రాజమహేంద్ర కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి కార్యదర్శి ఆమీనా భాను, వార్డు సభ్యులు పులి లక్ష్మణ్, తాళ్లపల్లి శ్రీనివాస్ బొల్లంపల్లి కుమార్ పులి కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం హుండీ లెక్కింపు పటాన్ చెరు

అమీన్పూర్ భీరంగూడ గుట్టపై వెలిసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, , ఈవో శశిధర్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన హుండి లెక్కింపు జరిగింది. మహాశివరాత్రి సందర్భంగ వచ్చిన హుండీ ఆదాయం 8,62,677 రూపాయలు రాగ, దర్శనం టికెట్లు, టెండర్లు, అన్నదానానికి వచ్చిన విరాళాలు ద్వార సమకూరిన మొత్తం ఆదాయం 80 లక్షల 92 వేల 132 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో శశిధర్ గుప్తా తెలిపారు.

## రామంతాపూర్ ట్యాంక్ బండ్ పై మహనీయుల విగ్రహాలు పెట్టాలి

మేడ్చల్ రామంతాపూర్ లోని ట్యాంక్ బండ్ పై మహనీయుల,చరిత్రకారుల, పోరాటయోధుల,సంస్కృతికి ప్రతీకలైన మహానుభావుల విగ్రహాలను చేయాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కోరారు.ఈ మేరకు రామంతాపూర్ లో వివిధ కులసంఘాలతో,బీజేపీ నాయకులు కార్యకర్తలతో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి విగ్రహాలు నెలకొల్పుదామని చేసే ప్రయత్నాన్ని కొంతమంది వ్యక్తులు అడ్డుకోవడం జరిగింది.ఈ రోజు సమాజంలో ,ప్రజల్లో చైతన్యం రావడం జరిగింది. దేశం యొక్క సమైక్యత సమగ్రతల కొరకు కట్టుబడి దేశ భక్తి పెంపొందించడానికి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం కొరకు ఈ ర్యాలీ చేపట్టామని తెలిపారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను చేపట్టే విధంగా చూడాలని అప్పుడు ప్రజల్లో క్రమశిక్షణ,సేవాభావం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ విగ్రహాలను నెలకొల్పకపోవడం వల్లనే ఈ ర్యాలీ చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా ట్యాంక్ బండ్ పైన ఈ విగ్రహాలను ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు.

## బోడుప్పల్ లో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

బోడుప్పల్ కేశవనగర్ కాలనీలోని శ్రీ విశ్వనాథ శివాలయంలో శుక్రవారం ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ లు హాజరయ్యారు. ఆంజనేయ స్వామి అనుగ్రహం రాష్ట్ర ప్రజల పైన, కాలనీ ప్రజల పైన ఉండాలని,కరోనా లాంటి మహమ్మారి రాకుండా స్వామి వారు అనుగ్రహించాలని కోరారు. నన్ను ఈ ప్రతిష్టా కార్యక్రమానికి ఆహ్వానించిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఇంకా రానున్న కాలంలో అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 85% ఫలితాలు సాధించామని, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజాపాలన కొనసాగే విధంగా చూస్తామని తెలిపారు.

# భూపాలపల్లి జిల్లా కోర్టులో ఏసీబీ అధికారులు రైడ్స్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. ముగ్గురు కోర్టు సిబ్బంది రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పాలకుర్తి సాయి చరణ్ (స్టెనోగ్రాఫర్), పున్నం రజిత, కొమ్ము సునీతలు పట్టుబడ్డారు. సర్టిఫైడ్ కాపీ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయగా సీహెచ్ గోపాలరావు అనే న్యాయవాది ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో రైడ్స్ జరిపిన ఏసీబీ అధికారులు ముగ్గురిని పట్టుకున్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెరుపు ధర్నా

**బీసీ సబ్ ప్లాన్ తక్షణ అమలు చేయాలని డిమాండ్**
**బడ్జెట్లో బీసీలకు 55వేల కోట్లు కేటాయించాలి..**
**.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి...**
**బీసీలకు 42% శాతం విద్యా,ఉపాధి, ఉద్యోగ,కాంట్రాక్టుల్లో కల్పించాలి..**
**తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్.**




..తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లోని ఉబీని ఖజీతీని వద్ద మెరుపు ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేసి, బీసీలకు కేటాయించాల్సిన నిధులను పూర్తిగా విడుదల చేసి, ఆ నిధులను బీసీ వర్గాల అభివృద్ధికే ఖర్చు చేయాలని పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ వర్గాలు జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేసి బీసీలకు రావాల్సిన 55వేల కోట్లు ఈ బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు... విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, గృహ నిర్మాణం, వృత్తి అభివృద్ధి వంటి రంగాల్లో బీసీలకు 42 శాతం అమలు చేయాలని అలా జరిగినప్పుడే బీసీలకు నిజమైన లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు గుప్పిస్తూ...ప్రతి ఏడాది బడ్జెట్‌లో బీసీలకు కేటాయింపులు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ నిధులు పూర్తిగా ఖర్చు కావడం లేదని, ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఇది బీసీ వర్గాల పట్ల అన్యాయం మాత్రమే కాకుండా, వారి హక్కుల ఉల్లంఘన అని అన్నారు. ఈ మెరుపు ధర్నాలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,విద్యార్థి సంఘం నాయకులు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ ఐక్యతను చాటారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమానికి బీసీ సంఘాలు కూడా మద్దతునిస్తూ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు..తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్పష్టంబీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధంగా అమలు చేయాలి...55 వేల కోట్లు బీసీలకు బడ్జెట్లో కేటాయించాలిబీసీలకు కేటాయించిన నిధులను వేరే అవసరాలకు మళ్లించకుండా, వారి అభివృద్ధికే ఖర్చు చేయాలి...బీసీలకు 42% శాతం విద్య,ఉద్యోగ,కాంట్రాక్టుల్లో కేటాయించాలిబీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలిప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ వర్గాలకు న్యాయం చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతామని పార్టీ హెచ్చరించింది.

# ప్రాణాల కంటే ప్రయాణం ముఖ్యం కాదు...

## రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



ఒంగోలు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధుల్లో పోలీసు అధికారులు మరియు సిబ్బంది వాహనదారులకు రోడ్డు మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు.

వాహనదారులు ట్రాక్టర్ల డోర్లు బయటికి తీసి వాటిపై కూలీలను కూర్చోబెట్టుకొని రహదారులపై ప్రయాణించడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పగలు,రాత్రి సమయాల్లో కర్రలతో నిండిన ట్రాక్టర్లు రహదారులపై వెడల్పుగా ప్రయాణించడం వల్ల ఇతర వాహనదారులకు అవగాహన లేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఆటోల్లో అధిక లోడ్తో ప్రయాణికులను తీసుకెళ్లడం, వెనుక డోర్ తీసి ప్రయాణికులను కూర్చోబెట్టడం, డ్రైవర్ పక్కన నియమాలకు విరుద్ధంగా అదనపు వ్యక్తులను కూర్చోబెట్టడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. గూడ్స్ వాహనాల్లో(ట్రక్కు ఆటోలు, ట్రాక్టర్స్) ప్రయాణికులను తీసుకెళ్లడం కూడా చట్ట విరుద్ధమై, ప్రమాదాలకు కారణమవుతోందన్నారు.

రహదారి నియమాలను పాటించకుండా రాంగ్రూట్లో ప్రయాణించడం ఇతర వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించే విధంగా తమ వాహనాలకు రేడియం స్టికర్లు తప్పనిసరిగా అంటించుకోవాలని సూచించారు.ప్రమాదాల నివారణ దిశగా పోలీసు అధికారులు అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ, నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరంగా తెలియజేస్తున్నారు. ట్రాక్టర్లు, ఆటోలు, గూడ్స్ వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా నడిపినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# విద్యుత్ సుంకం పెంపు ఉపసంహరించుకోవాలి : సిపిఎం డిమాండ్




ఆత్మకూరు : చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు, కుటీర పరిశ్రమలపైన, చిరు వ్యాపారులతోసహా వాణిజ్య కనెక్షన్స్‌కు యూనిట్‌కు ఆరుపైసలుగా ఉన్న విద్యుత్ సుంకాన్ని ఒక రూపాయికి పెంచుతూ అసెంబ్లీలో బుధవారం బిల్లు పాస్‌చేయడం కూటమి ప్రభుత్వ హామీకి విరుద్ధమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, వీరన్న లు అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఫెర్రో ఎల్లాయిస్, టెక్స్‌టైల్ మిల్స్, చిన్న వ్యాపారస్తులు దారుణంగా నష్టపోతున్నస్థితిలో ఈ భారం మోపడం అన్యాయమని పేర్కొన్నారు. సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీలతో చిన్న పరిశ్రమల, వ్యాపారస్తులు అల్లాడిపోతున్నారని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని అవకాశం ఉంటే తగ్గిస్తామని చెబుతూ వస్తున్న రాష్ట్రప్రభుత్వం విద్యుత్ సుంకాన్ని 15 రెట్లు పెంచడం దారుణమని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన పెంపుదలను టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు చట్టబద్ధం చేయడం ద్వారా విద్యుత్ సంస్కరణల విషయంలో రెండు పార్టీలూ ఒకటేనని రుజువు అవుతోందని తెలిపారు. ఇప్పటికైనా పెంపుదల బిల్లును ఉపసంహరించుకుని విద్యుత్ సుంకాన్ని గతంలో మాదిరిగా ఆరు పైసలు చొప్పున మాత్రమే వసూలు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది.

# కాలభైరవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



సికింద్రాబాద్ మారేడ్ పల్లి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆలయ అధికారుల ఆహ్వానం మేరకు హాజరై స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి అనుగ్రహంతో జనులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టెంపుల్ మాజీ ఛైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేందర్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, నర్సింగరావు,పరమేష్ తదితరులు ఉన్నారు.

# జనాభా లెక్కల సేకరణలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాలి

అమరావతి,20 ఫిబ్రవరి: జనాభా లెక్కల సేకరణ విషయంలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆపి ఇండియా డా.వివిఎల్ఎన్ శర్మ కోరారు.(అవనిబబీబ నీట ఎనిటతిజీ,2027)పై ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులతో రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జనాభా లెక్కల సేకరణ-2027 కు సంబంధించిన సన్నద్ధత అంశాలు,మాస్టర్ ట్రైనర్స్,ఫీల్డు ట్రైనర్ల ఖరారు,జిల్లా సెన్సస్ అధికారులు,చార్జి అధికారులకు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈసమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.వివిఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది మరియు ప్రపంచంలోనే పురాతన మైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు. రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ),రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో డిజిటల్ అక్షరాస్యత చాలా బాగుందని కావున ఖచ్చితంగా ఉత్తమ డేటాను సేకరించడానికి వీలు కలుగుతుందని డా.శర్మ పేర్కొన్నారు. జనాభా గణన డేటా ప్రణాళిక, విధాన అభివృద్ధి మరియు సమాజ అవసరాలను అర్థం చేసుకోవడానికి కీలక మైనదిగా ఆయన చెప్పారు. అంతేగాక ఖచ్చితమైన ప్రణాళిక మరియు వనరుల కేటాయింపు కోసం ప్రక్రియ చాలా ముఖ్యమైనదని చెప్పారు. జనాభా గణన విజయవంతం అనేది అంకిత భావంతో పాల్గొనడంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు.

అంతేగాక డేటా సేకరణ కోసం నియమించబడే ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లకు సమర్ధవంతమైన శిక్షణపై కూడా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. జనాభా లెక్కల సేకరణ విజయవంతం అనేది సేకరించే డేటాను బట్టి ఉంటుందని చెప్పారు. జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డా.శర్మతెలిపారు. 2027 జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణతో పాటు వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు సహితం వ్యక్తిగతంగా సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకునేందుకు వీలుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డా.శర్మ వెల్లడించారు. జనాభా లెక్కల సేకరణ విషయంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈసమావేశంలో జనాభా లెక్కల సేకరణ రాష్ట్ర నోడలు అధికారి మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ఈసారి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్,వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక బాధ్యతగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జె.నివాస్ మాట్లాడుతూ దేశంలో మొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కావున రాష్ట్రంలో విజయవంతంగా జనాభా లెక్కల సేకరణకు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర స్థాయి సెన్సస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తరపున సిడిఎంఏ జి.సంపత్ కుమార్,కమిషనర్ సర్వే అండ్ సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్సు ఆర్.కూర్మనాధ్, స్వర్ణ గ్రామ,వార్డుల డైరెక్టర్ శివ ప్రసాద్,జిల్లా సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు,వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన మున్సిపల్ కమిషనర్లు,జేసిలు, డిఆర్ఓలు,అదనపు కమిషనర్లు,డిప్యూటీ కమిషనర్లు,రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 వ రోజు కొనసాగుతున్న సహకార సంఘం ఉద్యోగుల నిరవదిక సమ్మె..



ఆత్మకూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆదేశాల మేరకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 5వ రోజు నిరవదిక సమ్మె లో భాగంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆత్మకూరు బ్రాంచి కి అనుసంధానంగా ఉన్న నాగంపల్లి, వేంపెంట, ఆత్మకూరు సొసైటీల ఉద్యోగులు బ్రాంచ్ ఆవరణలో కూరగాయలు విక్రయిస్తూ నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు నాగేశ్వరరావు మరియు శ్రీరాములు మాట్లాడుతూ సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. జీవో నెంబర్ 36 ను వెంటనే అమలుపరిచి, 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహ పటానికి వినతి పత్రమును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ

విజయవాడ సురక్షా కమిటీ కన్వినర్ కె.వి.నరసయ్య ఆధ్వర్యంలో పేదలకు కుట్టు మిషన్లు, టిఫిన్ బండ్లను పంపిణీ చేచేసారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పాల్గోన్నారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ ప్రజలలో సేఫ్టీ కల్చర్ తీసుకురావడమే లక్ష్యంగా చేసుకుని సురక్షా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. నగరంలో సుమారు పది వేల ఐదు వందల సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఈ సురక్షా కమిటీలు కీలకంగా వ్యవహరించారు, సురక్ష కమిటీ కన్వీనర్ కె.వి. నరసయ్య, మానవ సేవే మాధవ సేవ అనే విధానాన్ని అవలంబిస్తూ మహిళా పోలీసు సిబ్బందికి ఉచిత మెడికల్ క్యాంప్ లను నిర్వహించారు. సురక్ష కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణ , కొండలపై 70 వేల విత్తనాలను డ్రోన్ల ద్వారా చల్లించడం జరిగింది. టి.టి.డి.అన్నధానానికి కూరగాయలను పంపించడం జరిగిందని అన్నారు.

అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత సుమారు 10 వేల సి.సి.కెమెరాలు, 42 డ్రోన్ లను ఏర్పాటు చేసిన ఘనత భారత దేశంలోనే మొట్టమొదటి గా మన ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ కు దక్కిందని అన్నారు. ఈ క్రమంలోనే ప్రజలందరిని సమాయత్తం చేసి మీ రక్షణ మా బాధ్యత మా రక్షణ మీ భాధ్యత అనే నినాధంతో సురక్ష కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీకి కన్వీనర్ గా కె.వి.నరసయ్య ని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

# మునిసిపాలిటీల ప్రజలు ప్రాపర్టీ టాక్స్ బకాయిలు సత్వరమే చెల్లించాలి: జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



**ఫిబ్రవ నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**రి 20, 2026-నిర్మల్:- మునిసిపాలిటీల ప్రజలందరూ తమ ప్రాపర్టీ టాక్స్ ను వెంటనే చెల్లించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మూడు మునిసిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ బకాయిలు ఎక్కువగా పేరుకుపోయాయని ఆయన తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ బకాయిలు ఉన్న ప్రజలంతా విధిగా తమ పన్నులను చెల్లించాలని వివరించారు. ప్రాపర్టీ టాక్స్ వసూలు కొరకు మూడు మునిసిపాలిటీలలో సోమవారం నుంచి, నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రజలు పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు అందించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పన్నుల చెల్లింపు ద్వారా, మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యపడుతుందని వివరించారు. కావున మూడు మునిసిపాలిటీల ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి తమ బకాయి పన్నులను చెల్లించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వేములవాడ హనుమక్క పల్లి లో చిరుత దాడి ఆవు మృతి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం అర్ధరాత్రి వేములవాడ మున్సిపల్ పరిధి హనుమక్క పల్లి గ్రామంలో చిరుత పులి ఆవుపై పంజా విసిరింది. ఆవు మృతి చెందింది. వివరాలలోకి వెళితే హన్మక్క పల్లె గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకు చెందిన ఆవు ను గురువారం రాత్రి పొలం వద్ద కట్టివేయగా చిరుత దాడి చేసి ఆవును చంపేసింది. శుక్రవారం ఉదయం పొలానికి వెళ్లిన రైతుకు రక్తపు మడుగులో పడి ఉన్న ఆవు కళేబరం కనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురి అయ్యాడు. ఆవు గొంతు భాగంలో ఉన్న గాయాలను గమనించిన అధికారులు, గ్రామస్తులు కచ్చితంగా అది చిరుత పులి దాడేనని బలంగా నమ్ముతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత కొన్ని రోజులుగా పులి మరియు చిరుత పులి సంచారం పై వార్తలు వస్తున్న నేపథ్యంలో గురువారం రాత్రి జరిగిన సంఘటన అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. చిరుత పులి దాడి సంఘటనను సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పాదముద్రలను సేకరించారు. ఇది చిరుతపులా లేక పెద్ద పులిన అన్న కోణంలో విశ్లేషిస్తున్నారు. మరొకవైపు రాత్రి వేళలో మరియు తెల్లవారుజామున రైతులు ఒంటరిగా పొలాల వద్దకు వెళ్ళవద్దని, పశువులను కొట్టల వద్ద ఉంచవద్దని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజల ను భయపెడుతున్న ఈ కూర మృగాన్ని వెంటనే బంధించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక పొత్తు



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** ఫిబ్రవరి 20జమ్మికుంట పట్టణ బిజెపి కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం పురస్కరించుకుని పట్టణంలో పెద్దసంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, స్వామి వివేకానంద, గాంధీ విగ్రహాలకు కౌన్సిలర్లు పూలమాల వేసి స్మరించుకున్నారు.ఈరోజు మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ ఆయాజ్ 3వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారి-రాజు, 10వ వార్డు కౌన్సిలర్ తూర్పటి చందన-శంకర్, 20వ వార్డు కౌన్సిలర్ గుర్రం కావ్య-పరుశరాములు తో ప్రమాణస్వీకారం చేయించారు, కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లను చైర్మన్,



వైస్ చైర్మన్లు శాలువాలతో సన్మానించారు.ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ లేకపోయినా ఆరెండు పార్టీలు అనైతిక పొత్తు కొనసాగించాలని లోపాయికారీ ఒప్పందం చేసుకుని చైర్మన్ ఎన్నికల్లో పాల్గోన్నాయని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు విమర్శించారు, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చైర్మన్ ఎన్నిక కోసం బిజెపి మద్దతు కావాలని అడిగాయని, మద్దతు ఇస్తే బిజెపికి వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు కోట్ల రూపాయల ఆశ చూపిన బిజెపి కౌన్సిలర్లు పార్టీ నిర్ణయం మేరకు అవినీతి పార్టీలకు మద్దతు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నికల్లో పాల్గోనలేదని తెలిపారు, ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధిలోగల జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన గురించి పలు సూచనలు ఇచ్చారు. బిర్లా ప్లాంటోరియం నుండి సప్లై చేయబడిన ఇన్ఫినిటీ వెల్ , డిఎన్ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్ లను పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేయబోయే ప్రతి ఎగ్జిబిట్ గురించిన పూర్తి సమాచారం ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు మ్యూజియం ని సందర్శించి విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుని వెళ్లేలా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి మ్యూజియంను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని సైన్స్ అధికారులను ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ సమిష్టి బాధ్యత

## తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్




**హన్మకొండ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 20:**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ బాలల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని,ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో,నిరంతర కృషి చేయాలని పేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ బృందం శుక్రవారం హనుమకొండకు చేరుకుని,మూడు బృందాలుగా విభజించి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్,హనుమకొండ జిల్లాల్లో బాలల సంక్షేమం,రక్షణ చర్యల అమలు తీరును పరిశీలించింది.హనుమకొండ శ్రీనివాస నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గర్భిణీలు, బాలింతలు,టేక్ హోమ్ రేషన్ (౹ఊఖీ) పొందుతున్న పిల్లలు మరియు ప్రీ-స్కూల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రీ-స్కూల్ కార్యకలాపాలను పరిశీలించి, పిల్లలతో ముచ్చటించారు. అక్షయపాత్ర పథకం ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.అనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రం (బౌద్ధిక వికలాంగుల సంరక్షణ కేంద్రం)ను సందర్శించి మేధో వికలాంగత కలిగిన బాలబాలికల సంరక్షణ, పునరావాసం, ప్రత్యేక విద్యా విధానాల అమలు తీరును పరిశీలించారు. ప్రత్యేక విద్యాబోధకులు,థెరపిస్టులు అందిస్తున్న సేవలను సమీక్షించి, వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికలు (ఎనిటతిలతిటబీజీశ్రీ అజీతీవ ఖశ్రీజీనిబ), థెరపీ సెషన్లు, జీవన నైపుణ్యాల శిక్షణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, వైద్య పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాలు, రికార్డు నిర్వహణ విధానాలను పరిశీలించారు. పిల్లల సామర్థ్యాలను అభివృద్ధి పరచేందుకు సంస్థ చేస్తున్న




కృషిని అభినందిస్తూ, వారి హక్కులు, గౌరవం, సమగ్ర అభివృద్ధి పరిరక్షణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు.కంచరకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, అక్కడే ఉన్న జిల్లా విద్యాధికారి శ్రీ గిరిరాజు గౌడ్ తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు.సమస్యలకు దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు ప్రారంభించామని తెలిపారు.మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన ప్రధాన ఎజెండా కమిషన్ పర్యటించిందని అన్నారు.వందన గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు మరియు బాలల సంరక్షణ సంస్థల్లో సురక్షిత, బాలహిత,సమగ్ర వాతావరణం నెలకొల్పేందుకు కమిషన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.సందర్శనలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య తో కలిసి నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ గురించి, కాంప్రహెన్సివ్ లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్ (సిఎల్ఎంసి) సేవలను అడిగి తెలుసుకొన్నారుకాగా కమిషన్ సభ్యుల వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ,డెమో అశోక్ రెడ్డి, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయి.

### ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్దల ఎడ భక్తి భావాలతో మెలగాలి

### వరుణ్ హై స్కూల్ వీడ్కోలు సభలో విద్యార్థులకు కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి పిలుపు.

కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) విద్యార్థినీ ,విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు వస్తాయని వరుణ్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న వరుణ్ హై స్కూల్ ప్రాంగణంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫేర్వెల్ డే సభలో కరస్పాండెంట్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలయెడ భక్తి భావాలతో విద్యార్థినీ, విద్యార్థులు మెలగాలని, మంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్తు చక్కగా ఉంటుందని విద్యార్థినీ ,విద్యార్థులకు పిలుపునిచ్చారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ కూడా ఒక ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే మనకు కావలసిన ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఎప్పుడూ కూడా రాగద్వేషాలు ఉండవని, విద్యార్థులందరూ కూడా మంచిగా చదువుకొని పరీక్షలలో ఉన్నతశ్రేణిలో పాసై మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలి అనే ఉద్దేశ్యంతో చదువుల పట్ల శ్రద్ధతో విద్యార్థులను మందలిస్తారు కానీ వారి పైన కోపము గాని ద్వేషంతో గాని ఎప్పుడూ కూడా ఉపాధ్యాయులు చేయరని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించాలి అనే తపనతోనే అరకొర విద్యార్థులను మందలిస్తారని ఆయన పేర్కొన్నారు. అంతే తప్ప కావాలని కొట్టడం అటువంటివి ఎవరూ చేయరని ఆయన తెలిపారు ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు అనేక అంశాలను పొందుపరుస్తూ తమ యొక్క పాఠాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్తారే తప్ప వేరే లేదన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న మన వరుణ్ హై స్కూల్ పట్టణ ప్రాంతాలలో ఉన్న కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసుకోకుండా ఉన్నత శ్రేణి ఫలితాలను ప్రతి ఏడాది సాధిస్తూ ఉన్నామని ఆయన తెలిపారు. అలాగే గత ఏడాది పదవ తరగతి నందు నూరు శాతం ఫలితాలు సాధించడంతోపాటు 600 గాను 584 మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానాన్ని సాధించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రతిభ అవార్డుకు ఎంపికై జిల్లా సర్వోన్నతాధికారి చేతుల మీదుగా ప్రతిభా అవార్డు పత్రంతోపాటు 20వేల రూపాయల నగదును అందుకున్నామని, ఈ విధంగా అన్ని రంగాలలో జిల్లాలో రాష్ట్రస్థాయిలో ఉన్న కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచామని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మన వరుణ్ హై స్కూల్ ఏర్పాటు ముప్పై మూడు సంవత్సరాలు పూర్తయిందని, అప్పటినుండి మన పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు ఎందరో వివిధ రాష్ట్రాల తో పాటు పలు దేశాలలో స్థిరపడ్డారని ఆయన కొనియాడారు. ఎందరో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్లో సీనియర్ సైంటిస్టులుగా కూడా మన విద్యార్థులు ఉన్నారంటే మన పాఠశాలలో ఉండే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బోధించిన విద్య వల్లే అత్యున్నత స్థాయికి వెళ్లారని ఆయన కొనియాడారు. మన పాఠశాల నుంచి ఎందరో ప్రభుత్వ ఉద్యోగులయ్యారని మరి ఎందరో ఇంజనీర్లు వివిధ రంగాలలో స్థిరపడ్డారని, ఆయన పేర్కొన్నారు. అలాగే పలువురు గ్రామీణ ప్రాంతాల నుంచి డాక్టర్లు అయ్యారని, ఆయన పిలుపునిచ్చారు. ఈ విధంగా మొక్కై వంగనిది మానై వంగునా అన్న చందంగా విద్యార్థినీ విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి క్రమశిక్షణతో ,పట్టువదలని విక్రమార్కుల్లా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అప్పుడే మనకు జన్మతః జన్మనిచ్చిన మన తల్లిదండ్రులకు, మనకు విద్యాబుద్ధులు చెప్పిన మన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు మన పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన వారవుతారని, ఆ విధంగా ప్రతి విద్యార్థి కూడా మార్చిలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచిగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతోపాటు, జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని, అలాగే ఈయడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోయే ప్రతిభా అవార్డులను ప్రతి ఒక్కరూ అందుకునేలా ఉండాలని కరెస్పాండెంట్ పిలుపునిచ్చారు. అలాగే మీరు కూడా పదవ తరగతిలో మంచి మార్కులతో పాసై ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయుడు డి ప్రణయ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు రామయ్య ఓబుళపతి నాగార్జున రామచంద్రారెడ్డి బాలసుబ్బయ్య పీవీ కళ్యాణి సుభాషిని సౌజన్య రవికాంత్ రెడ్డి తదితరులు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి గత పది సంవత్సరాలుగా మా పాఠశాలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు నేడు పరీక్షలు రాసి పాఠశాల నుంచి వెళుతున్నారంటే ఓ రకంగా బాధపడుతున్న ఉన్నత చదువులకు వెళుతున్నారని ఆనందం కూడా మరొకవైపు మాకు ఉందని మీరందరూ మనోధైర్యంతో ఇంతవరకు చదువుకున్న ప్రతి అంశాన్ని రాబోయే పబ్లిక్ పరీక్షలలో చక్కగా రాసి ఉన్నత ఫలితాలను సాధించాలని వారు తెలియజేశారు. అంతకుముందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ మేమెంతో కష్టపడి చదువుతున్నామని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వారు మాకు చెప్పిన అంశాలను క్షుణ్ణంగా చదువుకొని 600కు 590 కి పైగా మార్కులు సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి చేతులమీదుగా పరీక్షకు కావలసిన పాడ్ ,పెన్ ,పెన్సిల్, రబ్బర్, స్కేల్ మొదలగు వస్తువులను వారికి పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న మిగిలిన సహ విద్యార్థినీ, విద్యార్థులు అందరితో కలిసి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విందు భోజనాన్ని ఆరగించడం జరిగినది. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ఆనంద డోలికలతో, సాంస్కృతిక కార్యక్రమాలలో అంగరంగ వైభవంగా పాల్గొని ఉరకలెక్కించారు.

# మలకపేట యశోదా హాస్పిటల్ లో అధునాతన వైద్య సదుపాయాలు




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజాబలం)** ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతానికి చెందిన 33 సంవత్సరాల శ్రీమతి మరముల్ల ప్రియాంక భర్త రాంబాబు 12 జూన్ 2025 న వాంతులు విరేచనాలు వంటి లక్షణాలతో కండర బలహీనత వల్ల మలకపేటలో యశోదా హాస్పిటల్ లో చేరారని వెంటనే సమగ్ర రక్తపరీక్షలు బయోకెమికల్ మూల్యాంకనం మరియు బహుళ విభాగాల వైద్యుల పరిశీలన అనంతరం మొదట బయట హైవికలేమియా గా గుర్తించి అధునాతన చికిత్స కోసం అడ్మిట్ అయ్యారని పేర్కొన్నారు ఆసుపత్రిలో చేరిన సమయంలో తీవ్రమైన పోటాషియం లోపం మరియు శారీరక అస్థిరత




గమనించబడిందని అన్నారు తీవ్రమైన ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలు మరియు ఆటోఇమ్యూన్ సంబంధిత మెటబాలిక్ వ్యాధులు సకాలంలో చికిత్స చేయకవిత ప్రాణాపాయ స్థితులకు దారితీసే అవకాశం ఉంటుంది ముఖ్యంగా హైపోకలోమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ వంటి వ్యాధులు మూత్రపిండ సమస్యలు మరియు ఆటోఇమ్యూన్ రుగ్మతలతో కలిసివస్తే నరాల వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చు . ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముందస్తు గుర్తింపు , సమగ్ర వైద్య మూల్యాంకనం మరియు బహుళ విభాగాల సమన్వయంతో కూడిన చికిత్స అత్యంత అవసరమన్నారు . హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలిసిస్ మెరుగుదలలో ప్రైమరీ షోన్స్ సింద్రోమ్ , డిస్టల్ రీనల్ ట్యూబ్యులర్ అసిడోసిస్ , సెంట్రల్ ఫోంటైన్ మైలినోలిసిస్ , కొత్తగా ప్రారంభమైన సిక్స్ హైపర్కలేమియా సరిచేయబడింది . రోగిని అత్యంత జాగ్రత్తతో పర్యవేక్షించే విభాగంలో ఉంచి , నియంత్రిత విధానంలో విటాషియం స్థాయిలను సరిచేయడం , ఎలక్ట్రోలైట్ సమతుల్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ , ఆకస్మిక మార్పులు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాము . చికిత్సలో భాగంగా తీవ్రమైన హైపోకలేమియా నియంత్రితంగా సరిచేయడం , సీల్స్ నియంత్రణకు యాంటీ ఎపిలెప్టిక్ మందులు , రీనల్ ట్యూబ్యులర్ ఆసిడోసిస్ కు తగిన చికిత్స ప్రైమరీ షోన్స్ సింద్రోమ్కు ఇమ్యూనోథెరపీ , చికిత్స సమయంలో వచ్చిన హైపర్కలేమియాను వెంటనే గుర్తించి సరిచేయడం , న్యూరాలజీ , నెఫ్రాలజీ , రుమటాలజీ , క్రిటికల్ కేర్ , జనరల్ మెడిసిన్ తదితర విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించము . క్రమంగా రోగిలో కండర బలం మెరుగుపడి ఏటాషియం స్థాయిలు స్థిరపడ్డాయి హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ ప్రాణాపాయ స్థితికి దారితీసి వ్యాధి . తీవ్ర పొటాషియం లోపం వల్ల అకస్మాత్తుగా కండర బలహీనత మరియు శ్వాస సమస్యలు రావచ్చు ముఖ్యంగా ఆటోఇమ్యూన్ మరియు మూత్రపిండ సంబంధిత కారణాలను గుర్తించడం అత్యంత కీలకం . సకాలంలో ఎలక్ట్రోలైట్ సరిచేయడం మరియు బహుళ విభాగాల సమన్వయం ఈ కేసులో కీలక పాత్ర పోషించాయి అని అన్నారు . ఫలితంగా ఆసుపత్రి చికిత్స సమయంలో రోగి స్థిరంగా కోలుకుని , కండర బలం మెరుగుపడి , ఎలక్ట్రోలైట్ స్థాయిలు సాధారణ స్థాయికి చేరి 18 జూన్ 2025న రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి ఔషధాలు ఆహార నియమాలు మరియు క్రమమైన ఫాలోఅప్ సూచనలు ఇచ్చాము ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలకపేట లో అందుబాటులో ఉన్న అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు అనుభవజ్ఞులైన నిపుణులు మరియు 24 గంటల క్రిటికల్ కేర్ సేవల సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిందని అన్నారు

# ఈనెల 26 నుండి 29 వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రారంభం

## గోడ పత్రిక ఆవిష్కరణలో మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజాబలం)** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం( తాళ్ల తిరునాళ్ల) కొమ్మినేపల్లి పండితాపురం భక్త జన బృందం వారి ఆధ్వర్యంలో ఈనెల 26వ తారీకు గురువారం నుండి 1/3/2026 ఆదివారం వరకు జరుగుతుందని, మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన వలసిందిగా మాజీ జడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము వద్ద గురువారం నాడు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జునరావు, మద్దినేని రమేష్ బాబు, ధనియాకుల మాధవరావు ల తో కళ్యాణ మహోత్సవ గోడపత్రికను మల్లి బాబు యాదవ్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కొమ్మినేపల్లి పండితాపురం గ్రామంలో దాదాపు 200ల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రతిష్టించడం జరిగిందని, నాటినుండి ప్రతి ఏడాది మహాశివరాత్రి తదనంతరం తొమ్మిదో రోజు నుండి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, ఈ సందర్భంగా మహా తిరునాళ్ల( జాతర) నిర్వహించ బడుతుందని, ఈ కార్యక్రమానికి ఖమ్మం వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని, తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామిని తలుచుకుని ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా జరిగితీరుతుందని బత్తుల విశ్వాసంగా పేర్కొనటం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు ధరావత్ లాలు, శీలం పుల్లయ్య తోటకూరి భద్రయ్య, వార్డ్ మెంబర్లు దొడ్డ పరమేష్, బానోతు రామచంద్రు, బానోతు స్వర్ణ గూగులోత్ భావసింగ్ గ్రామ నాయకులుపాటిబండ్ల ప్రసాదు ఉప్పుగుండ్ల వీరభద్రం దిండిగల శబరినాథ్, దొడ్డ నాగేశ్వరరావు, బండి ఎల్లయ్య జన్నారపు లింగయ్య బత్తుల ఉపేందర్, దొడ్డ వేణు, అంబడిపూడి వెంకటయ్య పాటి బాబు కొమ్మిని వెంకన్న దొడ్డ మల్లేశం చల్లా వీరన్న బాధావత్ నాగరాజు బత్తుల వీరబాబు బేతి వెంకటేశ్వర్లు మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఎపి దృష్టి: చంద్రబాబు

అమరావతి ఫిబ్రవరి 20 గూగుల్ లాంటి సంస్థల రాకతో ఎఐ డేటా హబ్ గా విశాఖ మారుతుందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోడీ పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడారు. మోడీ ఆకాంక్షను దేశం సాధించి తీరుతుందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందన్న విశ్వాసం ఉందని తెలియజేశారు. పౌరులందరికీ లబ్ధి కలిగేలా సావరిన్ ఎఐ వినియోగానికి ప్రయత్నిస్తున్నామని, డీప్ టెక్నాలజీలో మరింత ముందుకెళ్లేలా ఎపి దృష్టి సారిస్తోందని సిఎం పేర్కొన్నారు. ఎపిలో స్పేస్, డ్రోన్, మెడ్ టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, పెట్టుబడుల ఆకర్షణతో పాటు క్వాంటం ఎకో సిస్టం తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# ఇంజనీరింగ్ విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రోత్సాహం హ్యాకథాన్







**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజాబలం)** ఖమ్మం పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి హ్యాకథాన్ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ప్రారంభం అయింది సుమారు 114 టీమ్స్ ఈ హ్యాకథాన్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి కలశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఈ సాంకేతిక పోటీ విద్యార్థులకు ఒక గొప్ప వేదికగా నిలిచింది అని హ్యాకథాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం కొత్త ఆలోచనలను వెలికి తీయడం,రియల్ టైమ్ సమస్యలకు టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు కనుగొనడం,టీమ్ వర్క్, లీడర్‌షిప్ మరియు టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం,స్టార్టప్ ఐడియాలను ప్రోత్సహించడం అని అన్నారు.ఈ హ్యాకథాన్‌లో విద్యార్థులు 24 గంటల పాటు నిరంతర శ్రమతో తమ ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో ఆవిష్కరించారు. ముఖ్యంగా సెమికండక్టర్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఎలక్ట్రిక్ వెహికిల్ (ఇఎ) టెక్నాలజీ, కాంక్రీట్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్ రంగాలకు సంబంధించిన ఆధునిక మరియు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (ఎమెం) హెడ్ మాట్లాడుతూ సందీప్ ముక్తాలా , తెలంగాణ వ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున టీమ్స్ పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి హ్యాకథాన్‌లు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు దోహదపడతాయని తెలిపారు.కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి పోటీల ద్వారా విద్యార్థుల్లో పోటీ భావన, ఆవిష్కరణాత్మక దృక్పథం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఇంత భారీ స్థాయిలో నిర్వహించిన ఈ హ్యాకథాన్ సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలకు మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ రావు తేజ మాట్లాడుతూ, మెడికల్,సెమికండక్టర్ మరియు ఎలక్ట్రిక్ వెహికిల్ రంగాల్లో తెలంగాణ యువతకు అపార అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో పోటీ పడగల స్థాయికి ఎదగాలని సూచించారు.కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ, పరిశ్రమలతో అనుసంధానమైన ప్రాజెక్టులపై కళాశాల ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ఈ హ్యాకథాన్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలో ఎదురయ్యే సవాళ్లకు మరియు డేటా విశ్లేషణలో ఆధునిక పద్ధతులు నేర్చుకోవడం మరయు ప్రాక్టికల్ హాండ్స్-ఆన్ అనుభవం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కంపెనీ ల లో రియల్-టైమ్ కేస్ స్టడీస్ కి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, ఈ హ్యాకథాన్ విద్యార్థుల్లో టీమ్ వర్క్, టైమ్ మేనేజ్‌మెంట్, సమస్య పరిష్కరణ నైపుణ్యాలను పెంపొందించిందని పేర్కొన్నారు సెమికండక్టర్ రంగంలో తక్కువ పవర్ వినియోగంతో పనిచేసే చిప్ డిజైన్‌లు, ఎంబెడెడ్ సిస్టమ్ నమూనాలు ఆకట్టుకున్నాయి ఏఐ విభాగంలో హెల్త్ మానిటరింగ్ సిస్టమ్స్, ఫేస్ రికగ్నిషన్ ఆధారిత సెక్యూరిటీ మోడల్స్, స్మార్ట్ అనలిటిక్స్ అప్లికేషన్లు ప్రదర్శించ బడ్డాయి ఇవి టెక్నాలజీలో అధిక సామర్థ్యం కలిగిన బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, స్మార్ట్ ఛార్జింగ్ స్టేషన్లు, ఎనర్జీ ఎఫిషియెంట్ డ్రైవ్ సిస్టమ్స్ రూపొందించారు కాంక్రీట్ టెక్నాలజీలో పర్యావరణహిత మరియు అధిక బలమైన కాంక్రీట్ మిశ్రమాలపై వినూత్న పరిశోధనలు చోటు చేసుకున్నాయి.మెకానికల్ విభాగంలో ఆటోమేషన్ ఆధారిత యంత్రాలు, తక్కువ ఖర్చుతో వ్యవసాయ యంత్రాల నమూనాలు, స్మార్ట్ తయారీ విధానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ముగింపు కార్యక్రమంలో ఉత్తమ ప్రాజెక్టులకు నగదు బహుమతులు, ట్రోఫీలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు ఈ సందర్భంగా కళాశాల జరిగిన కార్యక్రమం లో టి ట ప్రతినిధులు యామిని వంశీ, కలశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు

# జే ఎన్ టి యుహెచ్ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొడెం సాయి కృష్ణ నియామకం





**కూకట్పల్లి (ప్రజాబలం) ఫిబ్రవరి 19:** జే ఎన్ టి యు హెచ్ జేఏసీ చైర్మన్ డా. మంద రంజిత్ కుమార్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ (స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్) పదవికి కొడెం సాయి కృష్ణ నియమించినట్లు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమర్థంగా స్పందిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కొడెం సాయి కృష్ణ నాయకత్వం వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామక ఉత్తర్వులు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అమల్లో ఉంటాయని, అలాగే నుంచే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొడెం సాయి కృష్ణ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని బాధ్యతాయుతమైన పదవులు అలంకరించి సంఘానికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ముకుందా జ్యువెలరీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్ జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ శుక్రవారం ముకుందా జ్యువెలరీ షో రూమ్ ను ప్రారంభించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ లో బంగారం ధరలు విపరీతంగా ఉన్నాయి. ప్రజలకు తక్కువ ధరలో.. 4-5% తక్కువ ధరలో బంగారం అందించాలనే ఉద్దేశ్యం తో ముకుందా జ్యువెలరీ షోరూమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇది వీరి తొమ్మిదో బ్రాంచ్. మంచి క్వాలిటీ గోల్డ్, రీజనబుల్ ప్రైజ్ లో ఇస్తున్నందుకు వీరు విజయవంతంగా ముందుకు వెళ్తున్నారు. జూబ్లీహిల్స్ లోని అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన బంగారం ను తక్కువ ధరలో అందించడం మంచి పరిణామమని అన్నారు.

ముకుందా జ్యువెలరీ షోరూం డైరెక్టర్ నిఖితా రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీ అవుట్ లెట్ తో ప్రజల ముందుకు రావడం సంతోషంగా ఉంది.. ఇది తొమ్మిదో బ్రాంచ్. లైట్ వెయిట్ జ్యువెలరీ తీసుకొచ్చాం. మేకింగ్ ఛార్జ్ లు ఉండవు. ప్రారంభోత్సవం సందర్భంగా లక్షకు పైగా కొనుగోలు చేసిన వారికి 5గ్రాముల వెండి నాణెం ఉచితం. ఈ ఆఫర్ నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉంటుంది. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ఈ షోరూం ను ఓపెన్ చేసా. వచ్చే నెల వైజాగ్ లో మరో బ్రాంచ్ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.

# మతాలు వేరైనా..మనుషులందరమూ ఒక్కటే..ఎసిపి నరేష్ రెడ్డి పిలుపు



**కూకట్పల్లి (ప్రజాబలం) ఫిబ్రవరి 19:** శాంతీ సామరస్యం, భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. బాలానగర్ పోలీసు స్టేషన్ లో రంజాన్ పండుగను పురస్కరించుకుని బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు అనేవి ఆయా మతాలను ఆచరిస్తున్న సందర్భంగా వచ్చినవి అని అన్నారు. మతాలు వేరైనా మనుషులం అంతా ఒక్కటే అని పేర్కొన్నారు. ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ పండుగలను మంచి స్నేహపూర్వకమైన వాతావరణంలో ఆత్మీయ బంధాలు ముడివేసుకునేలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఏ మతం వారైనా ఆయా మతాల వ్యక్తులు నిర్వహించుకునే పండుగలను తప్పకుండా గౌరవించాలని అప్పుడే నిజమైన మానవతా మనుషులుగా నిలుస్తామని అన్నారు. బాలానగర్ సిఐ నరసింహ రాజు మాట్లాడుతూ బాలానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో త్వరలో జరగబోయే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పవిత్ర రంజాన్ ఉపవాస దినాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే శక్తులు, వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులు కదలికలను ఎవరైనా గమనిస్తే తక్షణమే సమాచారాన్ని డయల్ 100 కు గానీ లేక బాలానగర్ పోలీసులకు గానీ తప్పకుండా తెలియజేయాలని కోరారు. మతాలు ఏవైనా కావచ్చు జరిగే పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకున్నప్పుడే ఆ పండుగకు అర్థం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సక్రమ్, ఎస్.ఐ హాజీ మియా, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జిందం కళ బాధ్యతల స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 20 (ప్రజాబలం ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రమైన సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జిందం కళ-చక్రపాణి శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులతో సిరిసిల్ల శాసనసభ్యులు తారక రామారావు సహకారంతో 2020 నుండి 25 వరకు కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ గా పదవి నిర్వర్తించగా ఇప్పుడు మరోసారి కూడ కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ పదవిని చేపట్టగలిగాను ఈ చైర్మన్ పదవి చేపట్టడానికి నాకు సహకరించిన కౌన్సిలర్ సభ్యులకు అదేవిధంగా మొదటి నుండి నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహించిన నా మూడో వార్డు ప్రజలందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజలందరికీ పారదర్శకమైన పరిపాలన అందేలా చూస్తూ సిరిసిల్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తూ స్వచ్ఛ సిరిసిల్లగా ఒక ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా సిరిసిల్లను తీర్చిద్దడం కోసం కృషి చేస్తానని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్‌గా దార్ల సందీప్ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాష , కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చైర్‌పర్సన్ బాధ్యతలు చేపట్టిన జిందం కళకు పట్టణ ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.



# వేములవాడ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా. కాంగ్రెస్ పార్టీకి సవాలు విసిరిన బిఆర్ఎస్ శ్రేణులు.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాసంలో పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ శెట్టి విజయ్ మాట్లాడుతూ వేములవాడ ఆలయం ముందు రోడ్ల వెడల్పు విషయంలో నిర్వాసితులకు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణలో గజానికి 30 వేల రూపాయలు ఇస్తే ,గుడి ముందు నివాసగృహాలు కోల్పోయిన వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గజానికి 30 వేల రూపాయలు ఇవ్వకుండా, కేవలం 11,000, 22 వేల రూపాయలు, 50,000 ఇచ్చి ఓట్లు వేసిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని గుర్తు చేశారు. గత సంవత్సరం జూన్లో వేములవాడ ఆలయం ముందు కూల్చిన మట్టిని తీయకుండా 9 నెలల నుండి రోడ్ల వెడల్పు పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని అధికార పార్టీపై తీవ్రంగా విమర్శించారు. వేములవాడ పట్టణ అభివృద్ధి కానీ, పట్టణ ప్రజలకు గాని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీ నరసింహారావు సబ్జెక్టు లేకుండా మాట్లాడారు అని ఆయనపై ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గతంలో దేవాలయం ముందు చిరు వ్యాపారుల తరపున దేవస్థానం మూసివేస్తే వారు ఆర్థికంగా నష్టపోతారు అని, వారి జీవన విధానం పొట్ట కొట్టదు అని చల్మెడ రిక్వెస్ట్ చేశారు. కానీ ప్రభుత్వ విప్ ఒంటెద్దు పోకడలకు వెళ్లి పట్టణ చిరు వ్యాపారులకు నష్టం చేయడం జరిగిందని గుర్తు చేశారు. పైగా శివరాత్రికి రాజన్న భక్తులకు దర్శనం కల్పిస్తానని గుడి తెరవకుండ రాజన్న భక్తులను మోసం చేసి రాజన్న భక్తుల ఆత్మ గౌరవానికి భంగం కలిగించారని విజయ్ తీవ్రంగా మండిపడ్డారు. తిప్పాపూర్ మూల వాగు రెండవ బ్రిడ్జి 40% పూర్తయిన నాడు అనేకసార్లు పరిశీలించి నేడు అధికారంలోకి వచ్చి సుమారు రెండున్నర సంవత్సరాలు అయినా ఇంకా పనులలో జాప్యం జరుగుతుంది ఎందుకు విప్ చెప్పాలన్నారు. కేవలం వార్డుకు 5 మంది చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి రెండో విడత పేరుతో పట్టణ ఓట్లు దండుకున్నారని ఆయన మండిపడ్డారు. పార్వతీపురంకు ఎదురుగా డబుల్ బెడ్ రూములు నాణ్యత లేవని విమర్శలు చేసి 144 మందికి స్లాబులు వేస్తే మీరు పూర్తి చేసి ఇస్తున్నారే తప్ప మీరు కొత్తగా డబుల్ బెడ్ రూములు కట్టించింది ఏదీ లేదని అన్నారు. పట్టణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. గత ప్రభుత్వము మొదలుపెట్టిన పనులు మినీ పార్క్, వీటీడీఏ ద్వారా మేము ఐదు కోట్ల 50 లక్షలు కేటాయించి తెలంగాణ చౌక్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ఇరువైపులా డ్రైనేజీలు పూర్తి చేస్తే డబుల్ బిటి రోడ్డు ఇన్ని రోజులు ఎందుకు ఆగిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక సమతుల్యత పాటించడం లేదని, కాంగ్రెస్ పార్టీలో దళితులు 5 మంది కౌన్సిలర్ గా గెలిస్తే వారు వైస్ చైర్మన్ కు అర్హులు కాదా అని విజయ్ సూటిగా ప్రశ్నించారు. గుడి చెరువులో మురికి నీరు కల్వకుండ మేము గతంలో మూడు కోట్లతోని టెండర్ ప్రక్రియ పూర్తయిన ఇంకా మూడు కోట్ల 80 లక్షలు తెచ్చామని కానీ అవి కాగితల వరకే పరిమితం అయ్యాయని నిమ్మ శెట్టి విజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆలోచించి మాట్లాడడం నేర్చుకోవాలని ఆయన చురకలు అంటించారు. బిఆర్ఎస్ పార్టీ బి ఫాంపై గెలిచిన కౌన్సిలర్ ను కాంగ్రెస్ పార్టీలోకి ఎలా తీసుకుంటారని, సాక్షాత్తు శాసనం ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్ ఇతర పార్టీ ద్వారా ఎన్నికైన వ్యక్తికి వైస్ చైర్మన్ పదవి ఇచ్చి రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని నిమ్మశెట్టి విజయ్ తీవ్రంగా విమర్శించారు.అభివృద్ధి అంశం మాతో దమ్ముంటే చర్చకు రండి అని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరించండి కానీ అబద్దాలతో కాలక్షేపం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. దళిత సామాజిక వర్గానికి అన్యాయం చేశారని, ఒకే సామాజిక వర్గానికి పదవులను ఇచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గతంలో ఎన్ని పార్టీలు మారారో, ఎన్ని కండువాలు కప్పుకున్నారో ప్రజలందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏడుస్తున్నారు, ఆది శ్రీనివాస మోసం చేశారని, అది కాంగ్రెస్ పార్టీ వారు గ్రహించుకోవాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెసులో కుమ్ములాటలు ఎక్కువయ్యాయి.గురువారం రోజు మీడియా సమావేశంలో మాట్లాడిన వేములవాడ మున్సిపల్ కొత్త చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ కూడా గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే అని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంగల శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సిరిగిరి చందు, గోలి మహేష్, కందుల క్రాంతి కుమార్, జోగిని శంకర్, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి, రేగుల రాజేశం, నిమ్మ శెట్టి రాజు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాధా కిషన్ రావు, రాంబాబు, గోస్కుల నరసయ్య, మామిళ్ల కనకయ్య, చందనం శ్రీనివాస్, ప్రేమ్ చారి, ఉమర్, మిరియాల సంతోష్, ప్రభుత్వానిల్, రఫీ, అల్లాడి శ్రీనివాస్, బొల్లం దేవరాజు, అసద్, రాజు, శివరాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాచరణ స్వామి ఉత్సవాలు..



**.వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా** మోమిన్ పేట/మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామ సమీపంలో రాచన్న స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు,ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

## దిక్కులేని అన్నా చెల్లెలు ఆదుకున్న బద్వేలు అధికారులు

బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం రేకలకుంట గ్రామానికి చెందినటువంటి "అన్నా-చెల్లెళ్ల బంధం" అనేటువంటి వృద్ధుల విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి చేరడంతో ట్విట్టర్ ద్వారా కడప జిల్లా కలెక్టర్ గకి తెలపడం జరిగింది. కడప జిల్లా కలెక్టర్ అయినటువంటి చెరుకూరి శ్రీధర్ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ ని ఆదేశిస్తూ వారిని వివరాలు అడిగి తెలుసుకుని వారికి అవసరం అయినటువంటి సహాయాన్ని, ప్రాథమిక అవసరాలు సమకూర్చమని చెప్పగా, , బద్వేల్ ఆర్డీవో ఏ చంద్రమోహన్ గోపవరం మండల ఎమ్మార్వో జీవన్ చంద్రశేఖర్ వారి సిబ్బంది తోటి సదరు వృద్ధులను వారు నివాసం ఉంటున్నటువంటి పీపీ కుంటకు చేరుకొని కలవడం జరిగింది.తర్వాత వారిలో అందుబాటులోనే ఉన్నటువంటి ఒకరైన పొంతగిరి లక్ష్మీనారాయణమ్మ కి అవసరమైన ఆధార్ కార్డు సైతం లేకపోవడంతో ఆర్డీవో చర్యతీసుకొని తక్షణమే స్థానిక సచివాలయానికి తీసుకువెళ్లి ఆధార్ ఎన్రోల్మెంట్ చేయించడం జరిగింది.అదేవిధంగా సదరు వృద్ధులను బద్వేల్ మున్సిపాలిటీ పరిధి గాంధీనగర్లో ఉన్నటువంటి ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించి ఇక్కడ ఉన్నటువంటి నిర్వాహకులు పిడతల రవికుమార్, ఆశ్రమ నిర్వాహకులకు అప్పగించి వారికి అవసరమైనటువంటి సేవలను అందించాలని వారి బాగోగులు చూసుకోవాలని వివరిస్తూ వారికి మూడు జతలు బట్టలు 5000/- రూపాయల నగదు అందజేయడం జరిగింది. నైట్ షెల్టర్ లో చేర్పించి స్థానికంగా ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్కి ఆదేశిస్తూ ఆమెకు అవసరమైనటువంటి వైద్య పరీక్షలు చేయించి మందులను ఇప్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గోపవరం తాసిల్దార్ . జీవన్ చంద్రశేఖర్ వారి సిబ్బంది అలాగే బద్వేలు మున్సిపల్ కమిషనర్,నరసింహారెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలిసిన సంగారెడ్డి నూతన పాలకవర్గం..



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు శుక్రవారం నాడు సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు,కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియజేశారు,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,నిర్మల ఇచ్చిన మాట మేరకు సంగారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు మేం కట్టుబడి ఉన్నామని వారు కలెక్టర్ కు వివరించారు,టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల సూచనల మేరకు సంగారెడ్డి మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారు కలెక్టరుకు వివరించారు,పారిశుద్ధం,ఇంటింటికి స్వచమైన తాగునీరు,ప్రతి గల్లీలో సిసి రోడ్లు,ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామని వాళ్ళు వివరించారు,సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గంలో యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారని,ఇది మున్సిపాలిటీకి చాలా ప్రయోజనం చేకూర్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు,ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని,వాటిని పరిష్కరించాలని పాలకవర్గానికి ఆమె సూచించారు,ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్,సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ షఫీ హఫిజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోశ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, రవి నాయక్, గుర్రం ఝాన్సీ, మోతే శ్యామ్, వీణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష...




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/జిల్లా లోని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్ లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు,కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో మండల విద్యా అధికారులు, సమగ్ర శిక్ష విభాగంతో సమీక్షా సమావేశం జరిగింది,పీఎం శ్రీ పథకం, భవిత సెంటర్లు, కేజిబీవీ సివిల్ వర్క్సతో పాటు పలు విద్యా నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ సమగ్రంగా



పరిశీలించారు,భవిత సెంటర్ల నిర్మాణంలో జహీరాబాద్, మోగుడంపల్లి, కల్హేర్, కొండాపూర్, మనోహర్, మునిపల్లి, పుల్కల్, సిర్గాపూర్, కంగ్టి మండలాల్లో పనుల పురోగతిపై వివరాలు అడిగి, నిర్మాణ వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు,అలాగే కేజిబీవీ భవనాల నిర్మాణాల్లో న్యాల్కల్, నాగలిగిద్ద, పుల్కల్, మనూర్, సిర్గాపూర్, వట్పల్లి ప్రాంతాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు,పీఎం శ్రీ పథకం కింద సైన్స్ ల్యాబ్‌లు, ఇతర భవన నిర్మాణాల పురోగతిని విద్యా శాఖ అధికారులు కలెక్టర్ కు విచారించారు,పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఎన్ ఆర్ జి ఎస్ కింద మంజూరైన టాయిలెట్లను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు,పీఎం శ్రీ బడ్జెట్,డేటా, ప్రీ-ప్రైమరీ పాఠశాలల అంశాలు కూడా సమావేశంలో పరిశీలించబడ్డాయి,సంబంధిత విభాగాలకు డేటా ఖచ్చితత్వం, పనితీరుపై సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలుజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 :** ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న మార్చురీ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



# వేములవాడబిహానుమక్క పల్లి లో చిరుత దాడి ఆవు మృతి.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం అర్ధరాత్రి వేములవాడ మున్సిపల్ పరిధి హనుమక్క పల్లి గ్రామంలో చిరుత పులి ఆవుపై పంజా విసిరింది. ఆవు మృతి చెందింది. వివరాలలోకి వెళితే హన్మక్క పల్లె గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకు చెందిన ఆవు ను గురువారం రాత్రి పొలం వద్ద కట్టివేయగా చిరుత దాడి చేసి ఆవును చంపేసింది. శుక్రవారం ఉదయం పొలానికి వెళ్లిన రైతుకు రక్తపు మడుగులో పడి ఉన్న ఆవు కళేబరం కనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురి అయ్యాడు. ఆవు గొంతు భాగంలో ఉన్న గాయాలను గమనించిన అధికారులు, గ్రామస్తులు కచ్చితంగా అది చిరుత పులి దాడేనని బలంగా నమ్ముతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత కొన్ని రోజులుగా పులి మరియు చిరుత పులి సంచారం పై వార్తలు వస్తున్న నేపథ్యంలో గురువారం రాత్రి జరిగిన సంఘటన అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. చిరుత పులి దాడి సంఘటనను సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పాదముద్రలను సేకరించారు. ఇది చిరుతపులా లేక పెద్ద పులిన అన్న కోణంలో విశ్లేషిస్తున్నారు. మరొకవైపు రాత్రి వేళలో మరియు తెల్లవారుజామున రైతులు ఒంటరిగా పొలాల వద్దకు వెళ్ళవద్దని, పశువులను కొట్టల వద్ద ఉంచవద్దని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజల ను భయపెడుతున్న ఈ కూర మృగాన్ని వెంటనే బంధించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చిరుత సంచారంతో వేములవాడ రూరల్ మండల పరిధిలో గల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.

## వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం

## .వేములవాడ మున్సిపల్ పరిధి హనుమక్కపల్లిలో ఆవుపై చిరుత దాడి.



వేములవాడ టౌన్, (ప్రజాబలం), వేములవాడ అర్బన్ మండల పరిధిలోగల హనుమక్క పల్లి గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకు చెందిన పొలం దగ్గర కట్టేసిన ఆవు దూడపై గురువారం రాత్రి చిరుత దాడి చేసి చంపినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వేములవాడ పట్టణ శివారులోని హనుమక్కపల్లి వరకు చిరుత సంచారం ఉంది కాబట్టి వేములవాడ రూరల్ పరిధిలో గల గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు పొలం వద్దకు వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా ఉండాలి అని, పొలం వద్ద పశువులను రాత్రిపూట ఉండకుండా ఇంటి వద్ద కట్టేసుకోవాలని, రాత్రిపూట పొలం వద్దకు వెళ్లకుండా ఉండాలి అని, చిరుత సంచారం గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఏసీబీ వలలో విద్యాశాఖ అధికారులు

హైదరాబాద్ సైఫాబాద్ లోని పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయంలో సుపరిటెండెంట్ గా పని చేస్తున్న ఫణిరాజ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. రూ 70,000 లంచం తీసుకుంటూ ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. లంచం తీసుకున్న ఘటనలో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యలయంలో ని సీనియర్ అసిస్టెంట్ జి శ్రీధర్ కుడా దొరికిపోయాడు. ఒక స్కూలు కు 2026-27 ఏడాదికి గాను సీబీఎస్ఈ కి ఎన్ ఓ సీ జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేసారు. బాధితుడు ఏసీబీకి పిర్యాదు చేసాడు. దాంతో ఏసీబీ అధికారులు లంచం నగదు ఇస్తుండగా పట్టుకున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 20:** డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు,వీధి దీపాలు,డ్రైనేజీ,తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు గృహ నిర్మాణ, ఆర్అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.శుక్రవారం హంటర్ రోడ్డు న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.బ్లాక్ లుగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి తాగునీరు,విద్యుత్, సీసీ రోడ్లు,నీటి సంపులు,వాటర్ ట్యాంకులు,డ్రైనేజీలు,తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.న్యూశాయంపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి వాటర్ సప్లై, ట్యాంకులు ఉన్నాయా అని, ట్రయల్ రన్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు.హనుమకొండ అంబేద్కర్ నగర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బిల్డింగ్ పై ఉన్న వాటర్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించి నీటి సమస్యను వారిని అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్ కు ఆన్ ఆఫ్ పెట్టించాలని ఇండ్లవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులను సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు,డ్రైనేజీలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి ఇండ్ల నివాసులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇళ్ళ సముదాయంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిడబ్ల్యూఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...

## జొన్నగిరి ఎస్సై మల్లికార్జున

తుగ్గలి: జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు బాల్య వివాహాలపై జొన్నగిరి ఎస్.ఐ మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం రోజున విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రాత్రిపూట ఒంటరిగా ప్రయాణం చేయకూడదని, అదేవిధంగా చిన్నపిల్లల పట్ల కూడా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.గ్రామాల పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలియజేశారు.ప్రస్తుతం చిన్న పిల్లలపై, మహిళలపై జరుగుచున్న నేరాల గురించి పోలీసు వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈవ్ టీజింగ్,బాల్య వివాహాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు,మహిళలపై జరిగే నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మల్లికార్జున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,జొన్నగిరి పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com